మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శుక్రవారం
03-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 275
పేజీలు : 10

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, శుక్రవారం, తిథి. షష్ఠి సా.11.07 వరకు, నక్షత్రం: పునర్వసు, ఉ:05.57 వరకు, వర్జ్యం: మ.06.57-08.41 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.35-09.20 వరకు, రాహుకాలం: ఉ.10.34-11.59 వరకు

కాంగ్రెస్, అభివృద్ధి కలిసి ఉండవు..

ప్రధాని నరేంద్రమోడీ విమర్శలు..

న్యూఢిల్లీ, నవంబర్ 2 : ఈ నెలలో ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో ఎన్నికలు ఉండటంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. గురువారం ప్రధాని నరేంద్రమోడీ ఆ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఒక గిరిజన వ్యక్తి దేశానికి రాష్ట్రపతి కావడాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని ప్రధాని ఆరోపించారు. సమాజంలో ప్రతీ వర్గానికి అభివృద్ధి, ప్రగతి లబ్ధి చేకూరుతుందనేది బీజేపీ విధానమని, చరిత్రలో తొలిసారిగా గిరిజన కుటుంబానికి చెందిన మహిళను రాష్ట్రపతి చేయాలని బీజేపీ నిర్ణయించిందని, కానీ దీన్ని కాంగ్రెస్ వ్యతిరేకించిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆమెపై ..మిగతా 2లో

కేసీఆర్ సర్కార్ అవినీతి, దొల్లతనం
బట్టబయలు

కేసీఆర్ సొంత డిజైన్లతో కాళేశ్వరానికి ముప్పు

- లక్ష కోట్లలో సగం డబ్బులు దోపిడీ
- మేడిగడ్డ కుంగడానికి ఆయన నిర్ణయాలే కారణం
- ఇంజనీర్లు రూపకల్పన చేయడకపోవడమే ప్రమాదం
- లక్షకోట్లు ఖర్చు చేసివుంటే నాసిరకం పనులెందుకు
- అవినీతికి పరాకాష్టగా కాళేశ్వర్ ప్రాజెక్ట్ నిర్మాణం
- మేడిగడ్డను పరిశీలించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

వివరాలు.. 2లో

ఇకనైనా
ఓటు వేయండి

పెడబొబ్బలు పెట్టే మూడు రంగుల జెండాలు, ఎర్రెర్ర జెండాలు, పచ్చరంగుల జెండాలు దళితులకు ఏం జేసినై? గుండెమీద చెయ్యేసి ఆత్మ విమర్శ చేసుకోవాలె.. ఏ జెండా ఏం చేయలె..
- సీఎం కేసీఆర్

సంక్షేమం కావాలా..? సంక్షోభం కావాలా..? తేల్చుకోవాల్సిన సమయమిది

బీఆర్ఎస్‌ను గెలిపించాల్సిన బాధ్యత దళితులదే: సీఎం కేసీఆర్

ధర్మపురి, నవంబర్ 2 (మనం న్యూస్):

సంక్షేమం, సంక్షోభానికి మధ్య జరుగుతోన్న ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలి.. ప్రజలందరి సంక్షేమం, అన్ని ప్రాంతాల అభివృద్ధి ఓ వైపు.. కల్లబొల్లి కబుర్లతో పబ్బం గడుపుకునే పార్టీలు ఓవైపు మీ ముందుకు వస్తున్నాయి.. జాగ్రత్తగా వ్యవహరించి ఓటు వేయాలి.. అందరి బాగు కోరుకునే బిఆర్ఎస్‌ను మరోసారి గెలిపించండి.. మాయమాటలతో మభ్యపెట్టేందుకు వస్తోన్న పార్టీలకు మరోసారి తగిన విధంగా బుద్ధి చెప్పండి.. అంటూ కేసీఆర్ వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్‌ను గెలిపించాల్సిన బాధ్యత దళితులదేనని, ధర్మపురి నియోజకవర్గం నుంచి మరోసారి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించి హుజురాబాద్ తరహాలో దళిత బంధు ఒకేసారి పొందాలని పేర్కొన్నారు. గురువారం ధర్మపురిలో నిర్వహించిన ప్రజాశ్వీరాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇవాళ పెడబొబ్బలు పెట్టే మూడు రంగుల జెండాలు, ఎర్రెర్ర జెండాలు, పచ్చరంగుల జెండాలు దళితులకు ఏం జేసినై? గుండెమీద చెయ్యేసి ఆత్మవిమర్శ చేసుకోవాలె. ఏ జెండా ఏం చేయలె.. దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నరని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీకి ప్రైవేటైజేషన్ పిచ్చి పట్టుకుందని, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, రైల్వేలు అన్నీ ప్రైవేటీకరణ చేస్తున్నారని, చివరికి ఈ దేశాన్ని ఏం చేస్తారో అనే భయం ప్రతి ఒక్కరిలో వ్యక్తమవుతోందన్నారు. దేశంలో దళితులపై ఇప్పటికీ తీవ్ర స్థాయిలో దాడులు జరుగుతున్నాయని, ఈ దాడులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీదే బాధ్యత అన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో దళితుల పరిస్థితి దయనీయంగా ఉన్నదని, బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే అధికంగా దాడులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్లో కూడా దళితులపై పాశవిక దాడులు, వివక్ష కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, బీహార్, గుజరాత్లో చాలా భయంకమై దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. 'ఈ వివక్ష ఏంది? ఈ దురాగతం ఏంది? ఇది ప్రజాస్వామ్య దేశమా? అరాచకమా?'అని ప్రశ్నించారు. దశాబ్దాలుగా దళితులను బీజేపీ, కాంగ్రెస్ ఓటుబ్యాంకుగానే వాడుకొన్నాయని విమర్శించారు. తెలంగాణలో మాత్రమే దళితుల అభ్యున్నతి కొనసాగుతున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మళ్లీ దళారుల రాజ్యమే వస్తుందని, పైరవీకార్లు బయలుదేరతారని, భూములపై రైతుల అధికారం పోయి అధికారులు, నాయకుల పెత్తనం వస్తుందని హెచ్చరించారు. ఓటు వేసే ముందు ఆలోచించాలని సూచించారు. ఇది వ్యక్తుల మధ్య పోరాటం కాదని, పార్టీల మధ్యనే పోరాటమని, మంచి ప్రభుత్వం వస్తేనే మంచి పనులు జరుగుతాయని వివరించారు. కాంగ్రెస్ పార్టీ దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నదే తప్ప ఎన్నడూ వారి శ్రేయస్సును పట్టించుకోలేదని మండిపడ్డారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి ఏమిటో కండ్ల ముందు ఉన్నదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని కొప్పుల ఈశ్వర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ధర్మపురిలో చాలా చైతన్యం, ఆలోచన శక్తి ఉన్న ప్రాంతాలని సీఎం కేసీఆర్ అన్నారు. 'ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి. ఎవరు వద్దన్నా, కాదన్నా ఎవరో ఒకరు ..మిగతా 2లో

నామినేషన్లు
షురూ..!

- నేటి నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- 13న నామినేషన్ల పరిశీలన.. 15 వరకు ఉపసంభరణ
- 30న పోలింగ్..3న కౌంటింగ్.. అదేరోజు ఫలితాల ప్రకటన
- నామినేషన్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

2

అరాచకాలకు, అవినీతికి
ఖమ్మం నిలయం

- సామాన్యులు బతకలేని పరిస్థితి దాపురించింది
- ఆర్యవైశ్యులకు, ముస్లిలకు, అన్ని వర్గాలకు అందగా ఉంటా
- మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు
- మేకవన్నె పులి పువ్వాడ అజయ్ పొంగులేటి విమర్శ

2

బీజేపీ మూడో జాబితా
విడుదల

- అంబర్‌పేట్‌లో కష్ణయాదవ్‌కు అవకాశం
- బాబూమోహన్‌కి ఆందోల్ నుంచి టికెట్ కేటాయింపు
- తీవ్ర నిరాశలో బండా కార్తీకరెడ్డి, విక్రమ్ గౌడ్
- టికెట్ ఆశించి భంగపడ్డ ఇరువురు నేతలు
- 31స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించని బీజేపీ

హైదరాబాద్, నవంబర్ 2 (మనం న్యూస్): తెలంగాణ భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల మూడో జాబితా విడుదలైంది. 35మందితో థర్డ్ లిస్ట్ రిలీజ్ చేసింది బీజేపీ అధిష్టానం. తెలంగాణలోని మొత్తం119 అసెంబ్లీ స్థానాలకు గానూ ఇప్పటివరకు 88 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది బీజేపీ. 31స్థానాల్లో అభ్యర్థులను పెండింగ్ పెట్టింది. థర్డ్ లిస్ట్‌లోనూ 14 మంది బీసీలకి టికెట్లు కేటాయించారు. రెడ్డిలకు 11, ఎస్సీలకు 5, ఎస్టీలకు 3, బ్రాహ్మణ, వెలమలకు ఒక్కోటి చొప్పున టికెట్ ఇచ్చారు. మూడు లిస్ట్‌లలో కలిపి ముగ్గురు ఎంపీలను అసెంబ్లీ బరిలో దింపారు. జనసేన అడుగుతున్న సీట్లలో అభ్యర్థులను ప్రకటించలేదు బీజేపీ. పవన్ విదేశీయాత్ర నుంచి వచ్చాకే మిగతా సీట్లపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. థర్డ్ లిస్ట్‌లో అంబర్‌పేట్‌లో కిషన్ రెడ్డి స్థానంలో కష్ణయాదవ్‌కు టికెటిచ్చారు.ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన బాబూమోహన్‌కి ఆందోల్ నుంచి ..మిగతా 2లో



కాళేశ్వరం కరెప్షన్‌రావు కేసీఆర్

- సరైన జాగ్రత్తలు తీసుకోకపోవటంతో కుంగిపోయిన మేడిగడ్డ ప్రాజెక్టు
- మేడిగడ్డ పరిస్థితికి సీఎం కెసిఆరే కారణం : రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 2 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ అంటే కాళేశ్వరం కరెప్షన్‌రావు అనే పరిస్థితి వచ్చిందని ..మిగతా 2లో

ఓబీసీ జపం చేస్తున్న రాహుల్

- ఈ ఎన్నికల్లో ఎంతమంది బీసీలకు ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చారు?
- కాంగ్రెస్‌లో అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేసే దమ్ము ఉందా?
- రాహుల్‌కి బండి సంజయ్ ఛాలెంజ్

హైదరాబాద్, నవంబర్ 2 (మనం న్యూస్): తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేసే దమ్ము రాహుల్ గాంధీకి ఉందా? బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే ఓబీసీ కులగణన చేపడతామంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వింటే నవ్వొస్తోందన్నారు. భారతదేశాన్ని 50 ఏళ్లకుపైగా పాలించిన పార్టీ కాంగ్రెస్సే. అయినా ఏనాడూ ఓబీసీ కులగణన చేయాలనే ఆలోచన చేయని పార్టీ కాంగ్రెస్ అన్నారు. అధికారం కోల్పోయి పార్టీ మనుగడే ప్రశ్నార్థకమవుతుందని తెలిసి రాహుల్ గాంధీ ఓబీసీల జపం చేయడం కాంగ్రెస్ పార్టీ స్వార్థ ..మిగతా 2లో

5న కొత్తగూడెం, ఖమ్మంలో కేసీఆర్ సభ

- ఇప్పటి వరకు జరిగిన 3 సభలు విజయవంతం
- నోటిఫికేషన్ రాకముందే కత్తులు దింపుతున్నారు..
- మీడియా సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 2 (మనం బ్యూరో): ఈ నెల 5న కొత్తగూడం, ఖమ్మం జిల్లా కేంద్రాల్లో జరిగే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని మంత్రి, బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో గురువారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన మూడు సభలు విజయవంతమ య్యాయన్నారు. ప్రజా ఆశీర్వాద సభలతో ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న నాడి తెలుస్తోందన్నారు.

సభా ప్రాంగణం నుండి కేసిఆర్ అడిగిన ప్రతి ప్రశ్నకు అనూహ్య స్పందన లభించిందన్నారు. కేసీఆర్ మీద ప్రేమ ప్రజల్లో ఆవగింజ ..మిగతా 2లో

ఎన్నికల నిర్వహణకు సిద్ధం

2

మంచిమాట

శత్రువు నిన్ను ఎంత బాధపెట్టినా శత్రువు ముందు బాధపడకు ఎందుకంటే నీ బాధ వారికి ఇంకా సంతోషాన్ని ఇస్తుందే కానీ కనికరించేలా చేయదు కష్టమో, నష్టమో నవ్వుతూనే ఉండు నీ నవ్వే వారి గుండెలో మంట పెట్టేది.

శుభోదయం

కాంగ్రెస్‌తో దోస్తీకి
సీపీఎం గుడ్‌బై..

- 17 స్థానాల్లో ఒంటరి పోరుకు సిద్ధం
- సీపీఎం అభ్యర్థుల జాబితా విడుదల
- సీపీఎం గట్టి పోటీ ఉంటుంది
- తమ్మినేని వీరభద్రం

2

నామినేషన్లు షురూ..!

హైదరాబాద్, నవంబర్ 2 (మనం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన మైన నామినేషన్ల పర్వం శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. శుక్రవారం ఉదయం నోటిఫేషన్ విడుదలతో వెంటనే నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కోసం శుక్రవారం ఉదయం భారత ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయనున్నది. అదే రోజు నుంచి నామినేషన్ల పక్రియ ప్రారంభం కానున్నది. అభ్యర్థులు నామినేషన్ లు వేసేందుకు మూడో తేదీ నుండి 10 తారీకు వరకు అవకాశం ఉంది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ నవంబర్ 10 కాగా, నామినేషన్ల పరిశీలన నవంబర్ 13న జరుగనుంది. నామి నేషన్ల ఉపసంహరణకు చివరితేదీ నవంబర్ 15 కాగా,నామినేషన్ కేంద్రాలకు 100 మీటర్ల వరకు 144 సెక్షన్ విధించారు. కేవలం ఐదు మంది మాత్రమే నామినేషన్ కేంద్రాల వద్దకు రావాల్సి ఉంటుంది. నవంబర్ 30న పోలింగ్ నిర్వహించి డిసెంబర్ 3న ట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. ఎన్నికల ప్రక్రియకు ముందే ఎగ్జిట్ పోల్‌లను కేంద్ర ఎన్నికల సంఘం నిషేధించింది. అన్ని నియోజక వర్గాల్లో యంత్రాంగం నామినేషన్ పక్రియకు జిల్లా వ్యాప్తంగా నామినేషన్ సెంటర్లను సిద్ధం చేసింది. రెవెన్యూ, పోలీస్ శాఖ సమ న్వయంతో పటిష్ఠమైన భద్రతతో నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నామినేషన్ పత్రాలు విధి విధానాలపై రాజకీయ నాయకు లకు, పార్టీ ప్రతినిధులు ముందస్తుగానే అవగాహన కార్యక్రమాలు కల్పించారు. అభ్యర్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకు నేందుకు కేంద్రాల్లో అధికారులు సహాయక సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాల యాలను సిద్ధంచేసింది. ఆయా కార్యాలయాల్లో 3 నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య నామి నేషన్లు స్వీకరిస్తారు. ఈ నెల 5వ ఆదివారం సెలవు కావడంతో నామినేషన్లు తీసుకోరు. ఒకే రోజు ఎక్కువ సంఖ్యలో నామినేషన్లు వస్తే వారికి స్లిప్‌లు ఇచ్చి అందరూ నామినేషన్లు వేసే అవకాశం కల్పించనున్నారు. ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు మంచి రోజు లు ఉన్నాయని సమాచారం. ఈ మూడు రోజుల్లోనే ఎక్కువ సంఖ్య లో నామినేషన్లన్లు దాఖలవుతాయని అంచనా వేస్తున్నారు. నామి నేషన్ రోజు నుంచి ఎన్నికల ఖర్చును పరిగణనలోకి తీసుకుంటారు. జనరల్, బీసీ అభ్యర్థులకు రూ.10 వేల డిపాజిట్‌గా నిర్ణయించారు. రాష్ట్రంలో ఎక్కడ ఓటు ఉన్నా అభ్యర్థిగా పోటీ చేయవచ్చు. అయితే ఆయనను బలపరిచే వారు మాత్రం స్థానిక నియోజకవర్గానికి చెందిన వారై ఉండాలని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఒక అభ్యర్థి గరిష్ఠంగా నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ఈ సారి ఈ నామినేషన్లలో మార్పులు చేసింది. అఫిడవిట్ ను అసంపూర్తిగా నింపి ఇస్తే దానికి ఆర్‌వో నోటీసులు జారీ చేస్తారు. అభ్యర్థి దానిని సవరించాల్సిందిగా సూచిస్తారు. అప్పటికీ అభ్యర్థి స్పందించకుంటే నామినేషన్‌ను తిరస్కరించే అధికారం ఆర్‌వోకు ఉన్నది. నామినేషన్ దాఖలు చేయడానికి జనరల్, బీసీ అభ్యర్థులకు రూ.10 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు ధరావత్తు కింద చెల్లించాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం ఓట్లు తెచ్చుకుంటే డిపాజిట్ తిరిగి ఇస్తారు. అన్ని రాజకీయ పార్టీలు వరుసగా అభ్యర్థుల జాబితాలను విడుదల చేశాయి. కొన్ని సీట్లలో మాత్రమే అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. ఇదే సమయంలో నామినేషన్ల దాఖలుకు సమయం దగ్గర పడుతుండటంతో.. అభ్యర్థుల ఎంపికను ఫైనల్ చేసి.. బీఫాంలు ఇవ్వాలని నిర్ణయించాయి. సమయం ఎక్కువగా లేకపోవటంతోపాటు ప్రచారంపై దృష్టి పెట్టటానికి రెడీ అవుతున్నాయి పార్టీలు. టికెట్ రాని అభ్యర్థుల బుజ్జగింపులతోపాటు పొత్తుల్లోని పార్టీలతో చర్చల ను.. వీలైనంత త్వరగా ముగించాలని నిర్ణయించాయి.. ఈ క్రమం లోనే నామినేషన్ల గడువు అయిన నవంబర్ 3వ తేదీని దృష్టిలో పెట్టుకుని.. అన్ని పార్టీలు పెండింగ్.. అభ్యర్థులను ప్రకటించే పనిలో కసరత్తులు చేస్తున్నాయి. ఈ క్రమంలో బిజెపి తన మూడో జాబితాను విడుదల చేసింది.

ఎన్నికల నిర్వహణకు సిద్ధం

17 జిల్లాల్లో 166 సరిహద్దు చెక్‌పోస్టులు : సిఎస్

పోలింగ్ తేదీకి ముందే రాష్ట్ర సరిహద్దులను మూసివేయండి : ఇసి

హైదరాబాద్, నవంబర్ 2 (మనం న్యూస్): రాష్ట్రంలో జరిగే శాసనసభ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగం సంసిద్ధంగా ఉందని, శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. ఈ నెల 30న రాష్ట్రంతో పాటు దేశంలోని మరో 4 రాష్ట్రాలలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆయా రాష్ట్రాలు వాటి సరిహద్దు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డిజిపిలతో.. ప్రధాన ఎన్నికల కమి షనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు ఎసి పాండే, అరుణ్ గోయెల్లు గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్లు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి వర్చువల్ గా ఈ సమావేశంలో పాల్గొన్నారు. శాసన సభ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని, శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని ప్రధాన ఎన్నికల అధికారికి శాంతికుమారి వివరించారు.

పోలింగ్‌కు ముందే సరిహద్దులు మూసివేయండి : రాజీవ్‌కుమార్

ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ఏర్పాట్లపై కేంద్ర ప్రధాన ఎన్నిక ల కమిషనర్ రాజీవ్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. సరిహద్దుల్లో ప్రజల రాకపోకలకు అవకాశం లేకుండా పోలింగ్ తేదీకి ముందే సరి హద్దులను మూసివేయాలని, అత్యంత అప్రమత్తంగా ఉండాలని వి విధ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను ఆయన ఆదేశించారు. ఇప్పటికే తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ ప్రధాన కార్యద ర్శులు, డిజిపిలతో సంప్రదింపులు జరిపి సరిహద్దు చెక్ పోస్ట్ లను కట్టు దిట్టం చేశామని శాంతికుమారి వివరించారు. రాష్ట్రంలో నిఘా పెంచడం జరిగిందని దీని ఫలితంగా రూ. 385 కోట్ల మేర నగదు జప్తు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 17 సరిహద్దు జిల్లాల్లో 166 సరిహద్దు చెక్పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ సరిహద్దుల్లో పొరుగు రాష్ట్రాలు 154 సరిహద్దు చెక్పోస్టులను ఏర్పాటు చేశాయని ఆమె తెలిపారు. సరిహద్దు రాష్ట్రాలతో సమర్థవంతమైన సమన్వయం కోసం డిజిపి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేశామన్నారు. నవంబర్ 28వ తేదీ నుంచి పోలింగ్ జరిగే 30వ తేదీ వరకు రాష్ట్రంలో డ్రై డేగా ప్రకటించామన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా ప్రశాంతంగా ఉన్నాయని, సాధారణ నేర కార్యకలాపాలు కూడా తగ్గుముఖం పట్టాయని డిజిపి అంజనీకుమా ర్ ఎన్నికల అధికారులకు తెలిపారు. ఇప్పటి వరకు 182 మందిని ముందస్తుగా అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరె న్స్ లో సిటి అండ్ ఎక్సైజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ, సిఇఒ వికాస్రాజ్, హోం ప్రిన్సిపల్ సెక్రటరీ జితేందర్, అదనపు డిజి మహేష్ భగవత్, జిఎడి సెక్రటరీ శేషాద్రి, సిఆర్పిఎఫ్ ఐజిచారు సిన్హా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆలోచించి ఓటు వేయండి

(మొదటిపేజీ తరువాయి)

గెలుస్తుంటారు. కానీ, పోటీ చేసే వ్యక్తుల చరిత్ర, కార్యదక్షత, అను భవం ఏందనేది చూడాలి. అంతకు మించి వారి వెనుక ఏ పార్టీ ఉన్నది? దాని చరిత్ర ఏమిటి? వైఖరి ఏమిటి? దృక్పథం ఏమిటి? ప్రజల గురించి ఏం ఆలోచిస్తున్నది అనేది ఆలోచించాలి. ఎవరో చెప్పారని, కులం చూసి కాకుండా, నిజానిజాలు గుర్తించి, ఆలోచించి ఓటేయాలి' అని కోరారు. గతంలో ఎవరు అధికారంలో ఉన్నా దళితులను ఓటుబ్యాంకుగానే వాడు కొన్నారని, బీఆర్ఎస్ మాత్రమే వారి అభ్యున్నతి కోసం నిజాయితీగా పనిచేస్తున్నదని సీఎం కేసీఆర్ అన్నారు. ఉత్తరభారతదేశంలో దళితుల మీద దాడులు చేయని రోజు లేదు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదే శ్, బీహార్, ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్లో చాలా భయంకమై దాడులు జరుగుతున్నాయి. ఈ వివక్ష ఏంది? ఈ దురాగతం ఏంది? ఇది ప్రజా స్వామ్య దేశమా? అరాచకమా? దీన్నంతా ఆలోచించి నేను సిద్ధిపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే దళిత చైతన్య జ్యోతి అనే కార్యక్రమాన్ని పెట్టుకు న్నామని, ఈ రోజు దళితబంధుకు కూడా అదే స్ఫూర్తి అని కెసిఆర్ వెల్లడించారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టామని, ఓట్ల కోసమే అయితే ఎప్పుడో పెట్టేవాళ్లమని, పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడు రాష్ట్రంలో ఎన్నికలే లేవని సంకుచితంగా ఎప్పుడూ ఆలోచించలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ పనితీరుకు అదేగీ టురాయన్నారు. ధర్మపురి నియోజకవర్గం మొత్తానికి దళితబంధు పథకాన్ని వర్తింపజే స్తాం. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం ఒత్తిడి తెచ్చినా, రూ.25వేల కోట్ల నష్టాన్ని భరించాం కానీ కేంద్రానికి తలొగ్గలేదని తెలిపారు. రైతుబంధు ఏటా ఎకరానికి రూ.10 వేలు ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో రూ.16 వేలకు పెంచుతామని చెప్పారు. 'నేడు డబుల్ రోడ్డు వచ్చిందంటే తెలంగాణ, సింగిల్ రోడ్డు వస్తే ఆంధ్ర అని ప్రజలు భావించే పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. మనం ఎలా బతుకుతా మోనని ఏపీవాళ్లు బాధపడ్డారని, కానీ వాళ్లే నేడు ఇక్కడికి వచ్చి ధాన్యం అమ్ముకుంటున్నారన్నారు. పల్లెప్రగతి, పట్టణ ప్రగతి ద్వారా ఏ విధంగా పల్లెలు, పట్టణాలు బాగుపడ్డాయో అందరికీ తెలుసని అన్నీ కండ్ల ముందే ఉన్నాయని పేర్కొన్నారు.

పోడు పట్టాలిచ్చిన గొప్ప నేత కేసీఆర్: ధర్మపురి టిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల

ప్రాజెక్టులు కట్టి పచ్చటి పంట పొలాలను సస్యశ్యామలం చేసిన మహానేత సీఎం కేసీఆర్ అని ధర్మపురి బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వ ర్ కొనియాడారు. గిరిజనులను పోడు భూములకు యజమానులను చేసి న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ధర్మపురి నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు జరిగాయని, సంక్షేమ పథకాలు అమలయ్యాయని వివరించారు. కేసీఆర్ సంక్షేమ రాజ్య సృష్టికర్తగా ప్రజల మనసుల్లో నిలిచిపోతారన్నారు. దళితబంధు పథకంలో ఎస్సీల ఆర్థిక స్థితిగతులను మార్చిన ఘనత కేసీఆర్కే దక్కిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 30వేల ఎస్సీ కుటుంబాలకు దళితబంధు ఇచ్చేందుకు సర్వే కూడా పూర్తయిందని తెలిపారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ నాలుగో సారి ఎమ్మెల్యేగా తనను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు.

అరాచకాలకు, అవినీతికి ఖమ్మం నిలయం

ఖమ్మం, నవంబర్ 2 (మనం బ్యూరో): వామపక్ష భావజలంతో నైజాంకి వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర వున్న ఖమ్మం నేడు అరాచకాల కు, అవినీతికి, భూ కబ్జాలకు ఆలవాలమైదని, ఎక్కడ చూసినా అరాచ కాలు, భూఆక్రమణలతో సామాన్యులు బతకలేని పరిస్థితి దాపురించిం దని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని 32వ డివిజన్లో బొలిశెట్టి నాగేశ్వరరావు అధ్వ ర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మలతో పాటు పాలేరు ని యోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ముందుగా తుమ్మల మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి న దగ్గర నుండి కాంగ్రెస్ పార్టీని బతికించింది ఆర్య వైశ్యులేనన్నారు. బుధవారం జరిగిన సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఓటమికి భయపడి దిగజారుడు మాటలు మాట్లాడారని విమర్శించారు. పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణను ఏ విధంగా దోపిడి చేశారో రేపు జరగబో యే ఎన్నికల్లో ప్రజలు తెల్చబోతున్నారని, నీ కుటుంబం అవినీతితో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని, దళిత బంధు, బిసి బంధు పేరుతో య స్సీలను, బీసీలను మోసం చేశారని విమర్శించారు. నలభై సంవత్సరా ల రాజకీయ జీవితంలో ఎవరిని వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టలేదన్నారు. ఆర్య వైశ్యులకు, ముస్లింల అండ లేకుండా ఖమ్మంలో ఏ నాయకుడూ కుర్చీ ఎక్కిన చరిత్ర లేదని, గతంలో కూడా ఆర్య.వైశ్యులకు ప్రాధాన్య త ఇచ్చానని, భవిష్యత్తులో కూడా అధిక ప్రాధన్యత ఇస్తాననీ హామీ ఇచ్చారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాజకీయ నాయకుని వుం డాల్సిన లక్షణాలకన్న భిన్నమైన లక్షణాలు కలిగి వున్న వ్యక్తి పువ్వాడ అజయ్ అని, కక్ష సాధింపు అతని నైజమని అన్నారు. ఏ సామాజిక వర్గం దగ్గరకు వెళితే ఆ పేరు తగిలించుకుని తిరుగుతున్న మేక వన్నె పులి పువ్వాడ అజయ్ అని దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికల్లో అభి వృద్ధి చేసే నాయకుడు కావాలో అరాచకాలు చేసే

నాయకుడు కావాలో ప్రజలు తెలుచుకోవాలన్నారు. బుధవారం జరిగి న సభలో ముఖ్యమం త్రి మాట్లాడుతూ అరాచకంగా సంపాదించిన డబ్బులతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారంటూ అన్నారని, తాము అరాచ కంగా సంపాదించడానికి మీలాగా ముఖ్యమంత్రులం, మంత్రులం కాదని హితవు పలికారు. మీరే రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకున్నారనీ, నిన్న నీ ప్రసంగం చూస్తుంటే ఓటమిని అంగీకరించినట్లుందని పొంగు లేటి పేర్కొన్నారు. తాను శుభకార్యానికి ఇచ్చిన గడియారాలు గురించి కూడా ముఖ్యమంత్రి దిగజారి మాట్లాడారని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు నిన్ను పర్మినెంట్ గా పాం హౌస్ పరిమితం చేస్తారని ఘాటుగా విమర్శించారు. ప్రశాంత మైన జీవితం గడపాలంటే, అరాచకాలు లేని ఖమ్మాన్ని చూడాలంటే తుమ్మలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సిటి కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుగ్గల ఈశ్వరలింగం, యెర్నేని రామా రావు, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, ము న్నూరు కాపు సంఘం నాయ కులు శెట్టి రంగారావు, పొదిలి రవికుమార్, తాళ్లూరి హనుమంతరావు నాయకులు నాగండ్ల దీపక్ చౌదరి, దొడ్డా నగేష్, వడ్డేబోయిన నర్సిం హారావు, కోసూరి రమేష్ గౌడ్, శం కర్ నాయక్, కల్లూరిసోమనాథం, నరాలనరేష్, బాణాలలక్ష్మణ్, రుడావత్ రమాదేవి తదితర ముఖ్యనా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓబీసీ జపం చేస్తున్న రాహుల్

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. తెలంగాణలో 2 శాతం ఓట్లు కూడా రాని బీజేపీ బీసీని సీఎం ఎట్లా చేస్తుందని రాహుల్ గాంధీ చెప్పడం ప్రజలను తప్పు దోవ పట్టించడమే అని మండిపడ్డారు. బీసీలను అవమానించడమే. మొన్న కేసీఆర్ కొడుకు, నిన్న రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో బీసీ సీఎం కాకుండా చేస్తున్న కుట్రలో భాగంగానే ఉన్నాయన్నారు. బీసీలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ తరువాతే బీసీలకు ఓట్లు అడగాలని తెలిపారు. బీజేపీని విమ ర్శించే నైతిక అర్హత కాంగ్రెస్ కు లేదన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల నుండి ఆ తరువాత అన్ని ఉప ఎన్నికల్లోనూ, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ కంటే ఎక్కువగా సీట్లను, ఓట్లను సాధించిన పార్టీ బీజేపీ అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, కేసీఆర్ ప్రభుత్వ అవినీతి, నియంత, కుటుంబ పాలనను ఎప్పటికప్పుడు ఎండగడుతూ బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఆవిర్భ వించిన పార్టీ బీజేపీ తెలంగాణలో అధికారంలోకి రావడం తథ్యమన్నా రు. బీసీ నాయకుడిని ముఖ్య మంత్రిని చేయడం ఖాయమన్నారు. పేదింటి ఓబీసీ బిడ్డ నరేంద్ర మోదీని ప్రధాన మంత్రిని చేసిన చరిత్ర బీజేపీకి ఉందని గుర్తుచేశారు. 27మంది ఓబీసీలను కేంద్ర మంత్రులుగా చేసిన పార్టీ బీజేపీ అన్నారు. దళిత, ఆదివాసీ, మైనారిటీ బిడ్డలను రాష్ట్ర పతి చేసిన ఘనత బీజేపీదే అని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడే పార్టీ అన్నారు. అదే బాటలో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ వ్యక్తిని సీఎం చేయ డం తథ్యమన్నారు. మరి కాంగ్రెస్ చేసిందేమిటి? 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ఏనాడై నా 50 శాతానికిపైగా జనాభా ఉన్న ఓబీసీ వ్యక్తిని ప్రధానమంత్రిని ఎందుకు చేయ లేదు? పార్లమెంట్‌లో ప్రతిపక్ష స్థానం కోల్పోయి కాంగ్రెస్ మనుగడ ప్రశ్నార్థకమయ్యాకే ఓబీసీ కులగణన గుర్తు కొచ్చిందా? తెలంగాణ లో డిపాజిట్లు కూడా తెచ్చుకోలేని పార్టీగా హీనదశకు చేరిన తరువాత ఓబీసీలు గుర్తుకొచ్చారా? పార్లమెంట్‌లో పట్టుమని 10 శాతం సీట్లు కూడా లేని పార్టీ కాంగ్రెస్ అన్నారు. ప్రతిపక్ష స్థానం కోల్పోయి మరణ శయ్యపై ఊగిసలాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కులగణన ఎట్లా చెపడుతుం దో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఓబీసీ జపం చేస్తున్న రాహుల్ గాంధీ ఈ ఎన్నికల్లో ఎంతమంది బీసీలకు ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చారు? రాష్ట్రంలో బీసీలకు అత్యధిక సీట్లు కేటాయిస్తున్న పార్టీ బీజేపీ అని తెలిపారు.

కాంగ్రెస్, అభివృద్ధి కలిసి ఉండవు..

దుష్ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నిరసనలు బీజేపీకి మాత్రమే వ్యతిరేకం కాదని, గిరిజనులకు కూడా వ్యతిరేకమే అని కాంకేర్ లో జరిగిన 'విజయ్ సంకల్ప్' ర్యాలీలో ప్రధాని అన్నారు. అసాధ్యమనిపించిన పనులను తొమ్మిదేళ్లలో తమ ప్రభుత్వం చేసి చూపించిందని ప్రధాని మోడీ అన్నారు. మోడీ హామీ ఇస్తే, అది నెరవేరుతుందని, చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ బిల్లు గురించి ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందని, ఆ పార్టీ నాయకులు స్వలాభం కోసమే పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. ఛత్తీస్గడ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రజలు, బీజేపీ కలిసి పనిచేశాయని అన్నారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే తమ లక్ష్యమని ఆయన వెల్లడించారు. గత ఐదేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని మీరు చూస్తూనే ఉన్నారు.. ఇన్నేళ్లలో కాంగ్రెస్ నాయకులు, వారి బంధువులకు మాత్రమే బంగ్లాలు, కార్లు, ఆస్తులు పెరిగాయని ఆరోపించారు. కాంగ్రెస్, అభివృద్ధి రెండూ కలిసి ఉండవని, పేదల సంక్షేమమే కేంద్రంలోని తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని అన్నారు. ఛత్తీస్గఢ్లో 90 అసెంబ్లీ స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రంలో నవంబర్ 7, నవంబర్ 17న పోలింగ్ నిర్వహించి డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహించనున్నారు.

కాంగ్రెస్‌తో దోస్తీకి సీపీఎం గుడ్‌బై..

హైదరాబాద్, నవంబర్ 2 (మనం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్‌తో దోస్తీకి సీపీఎం గుడ్‌బై చెప్పింది. అడి గిన సీట్లు ఇవ్వలేదంటూ ఒంటరి పోరుకు సిద్ధమైంది. 17 స్థానాల్లో పో టీ చేయాలని నిర్ణయం తీసుకుంది. కాగా పొత్తులు, అభ్యర్థులపై కాం గ్రెస్‌కు సీపీఎం ఇచ్చిన డెడ్‌లైన్ దాటిపోవడంతో పోటీ చేసే స్థానాల జాబితాను ప్రకటించింది. 17మందితో కూడిన సీపీఎం అభ్యర్థుల జా బితాను ఆ పార్టీ నేత తమ్మినేని వీరభద్రం గురువారం ప్రకటించారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ, మెదక్, హైదరాబాద్ జిల్లాలో సీపీఎం పోటీ ఉంటుందని తమ్మినేని వెల్లడించారు. భద్రాచలం, అశ్వా రావుపేట, పాలేరు, మధిర, వైరా, ఖమ్మం, సత్తుపల్లి, మిర్యాలగూడ, నల్గొండ, నకిరేకల్, భువనగిరి, హుజూర్‌నగర్, కోదాడ, జనగామ, ఇబ్రహీంపట్నం, పటాన్‌చెరు, ముషీరాబాద్తో కూడిన జాబితాను విడు దల చేశారు. భద్రాచలంలో 8సార్లు వరుసగా గెలిచామని తమ్మినేని తెలిపారు. పాలేరు, భద్రాచలం సీటు కావాలని తాము పట్టుపడితే కాం గ్రెస్ ఇవ్వలేదని మండిపడ్డారు. భద్రాచలం, సత్తుపల్లి, పాలేరు సిట్టింగ్ కాబట్టి ఇవ్వబోమన్నారని తెలిపారు. వైరా, మిర్యాలగూడ, హైదరాబా ద్‌లో ఇస్తామని చెప్పారన్నారు. తాము అడిగిన సీట్లు ఇవ్వకుండా వాళ్ళు ఇచ్చే సీట్లకు చెప్పినా కూడా పొత్తు విషయంలో కాంగ్రెస్ మాట మార్చిందని దుయ్యబట్టారు. తమకు ఇస్తామన్న సీట్లు ఇవ్వలేదని మండిపడ్డారు. చర్చల సమయంలో ఎన్నో మెట్లు దిగి మాట్లాడామని, ఇంత అవమానకరంగా పొత్తులకు వెళ్లాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్‌తో కలిసి ఉండాలా విడిపోవాలా అన్నది సీపీఐ ఇష్టమని తమ్మినేని తెలిపారు. ఒకవేళ కాంగ్రెస్ సీపీఐకి రెండు టికెట్లు ఇస్తే.. అక్కడ పోటీ పెట్టబోమని తెలిపారు. సీపీఐ నిలబడే స్థానాల్లో వారికే సీపీఎం మద్దతిస్తుందన్నారు. మిత్రుత్వంతో చప్పట్లు కొట్టాలం టే రెండు చేతులు ఉండాలన్న ఆయన.. పొత్తు కుదరకపోవడానికి కాంగ్రెస్సే కారణమని విమర్శించారు. కమ్యూనిస్టుల ప్రాధాన్యతను నిలబెట్టుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో విడిగా ప్రకటించడం తప్ప మరో మార్గం లేదని అన్నారు. నిన్న భట్టి ఫోన్ చేసి ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని కోరారని పేర్కొన్నారు. ఇవాళ ఉదయం వరకు ఎదురుచూశామని, అనివార్య పరిస్థితుల్లో విడి గా వెళ్లడానికే నిర్ణయంచుకున్నామని తెలిపారు. బీజేపీని ఓడించడానికి బీఆర్ఎస్ను కూడా సపోర్టు చేస్తామన్నారు. అసెంబ్లీలో పేదల గొంతు వినిపించాలంటే సీపీఎంను గెలిపించాలని, కమ్యూనిష్టులు లేని శాసన సభలు దేవుడి లేని దేవాలయాలుగా ఉంటాయన్నారు. పొత్తు అవసరం లేదని కాంగ్రెస్ అనుకుంటుంది. పొత్తుల బ్రేకప్ మేము కోరుకుంది కాదు. ఏమెల్సీలు, మంత్రి పదవులు తీసుకోవడం సీపీఎం పార్టీ విధానం కాదు. సీపీఎం ఆనాడే ప్రధాని పదవిని సూత్రప్రాయంగా వదిలివేశాము. దాదాపు 24 సీట్లకు ప్రతిపాదనలు వచ్చాయి. కార్యవ ర్గంలో చర్చించి మరో రెండు మూడు సీట్లు ప్రకటిస్తాం. ఈ ప్రకటిం చిన సీట్లలో మార్పులు జరిగే అవకాశాలున్నాయి. కాంగ్రెస్‌కు సీపీఐ పొత్తు కుదరకపోతే మార్పులు ఉంటాయి. అభ్యర్థులను రెండు మూడు రోజుల్లో ప్రకటన చేస్తాం. బీజేపీ గెలుపుకు అవకాశం ఉన్న ప్రతీ సీటును ఓడించడం మా లక్ష్యం. బీజేపీ ఓడిపోయే సీట్లలో ఎవరు ఓడించే వారైతే వాళ్లకు ఓటు వేస్తాం. అది కాంగ్రెస్ అయినా బీఆర్ఎస్ అయినా అని తమ్మినేని పేర్కొన్నారు.

రాష్ట్రానికి వరం కాళేశ్వరం, దేశానికి శనేశ్వరం కాంగ్రెస్ పార్టీ

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణలో రాజకీయం హీటెక్కుతోంది. ఎన్నికల వేళ ఆయా పార్టీలు ప్రచారంలో నిమగ్నమయ్యాయి. ప్రత్యర్థులపై విమర్శలు గుప్పిస్తూ.. ప్రజలను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నేప థ్యంలోనే నేడు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. తెలం గాణ పప్పు రేవంత్ రెడ్డి, ఇండియా పప్పు రాహుల్ గాంధీ అంటూ విమర్శలు గుప్పించారు. వీళ్ళిద్దరూ ఎగేసికొని పోయి కాళేశ్వరం చూసి వచ్చారని, మహా ఇంజనీర్లు వీళ్ళు బ్రిడ్జి కూలిపోతుంది అని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎక్స్పానషన్ లెవల్‌ను చూపిస్తూ కాళేశ్వ రం బ్రిడ్జి కూలిపోతుంది అంటూ ఫోటోలు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇది వీళ్ళ అవగాహన అని ఆయన ఎద్దేవా చేశారు. జనాన్ని ఆగం చేసే ప్రయత్నం చేస్తోంది కాంగ్రెస్ పార్టీ లోని ఈ చిల్లర గాళ్ళు అంటూ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రానికి వరం కాళేశ్వరం, దేశానికి శనిశ్వరం కాంగ్రెస్ పార్టీ అని మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీకి చరిత్ర తె

అభివృద్ధి నేతతోనే మేమంతా

- దేడ్‌లాఖ్ మెజార్టీ పక్కా
- జై కొడుతున్న గ్రామాలు... కులసంఘాలు
- మనలో మనకే పోటీ అంటూ ప్రచారం

సిద్దిపేట, నవంబర్ 02, మనం న్యూస్ ప్రతినిధి: ప్రతిక్షణం అన్ని విషయాల్లో అండగానిలుస్తూ అభివృద్ధిలో సిద్దిపేటను అగ్రగామిగా నిలిపిన హరీష్‌రావు వెంటే మేమంతా అంటూ సిద్దిపేట నియోజకవర్గం ఏకపక్షమవుతోంది. ఐదేళ్ల పాటు అండగా ఉండే హరీష్‌రావు కోసం ఒక్క నెల ప్రచారం మేమే చేస్తాం... ఓట్లు మేమే వేస్తాం... దేడ్‌లాఖ్ పక్కా మెజార్టీ ఇస్తామంటూ ఏకపక్షమవుతున్నారు. ప్రతిపక్షాలకు డిపాజిట్లే రాని సిద్దిపేటలో వార్డుకు వార్డుకు, గ్రామానికి గ్రామానికే పోటీ అంటూ మెజార్టీ ఓట్ల సాధన కోసం పోటీ పడుతున్నారు. ఏడవసారి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలుస్తున్న హరీష్‌రావుకు దేడ్‌లాఖ్ మెజార్టీని గిఫ్ట్‌గా ఇస్తామంటూ పల్లెలు, కుల సంఘాలు ఏకమవుతున్నాయి.

ఇబ్రహీంనగర్‌లో

చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్‌లో తుర్కకాశీ సంఘం, రామన్నపల్లి ప్రజలు తమ ఓట్లన్నీ గంపగుత్తగా హరీష్‌రావుకే అంటూ తీర్మానం చేశారు. ఈ తీర్మాన కాపీలను జెడ్పి చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డిలకు అందజేశారు. ఆపద అంటే చాలు మరుక్షణం ఆలోచించకుండా స్పందించే మనిషి హరీష్‌రావు అని, అభివృద్ధిలో సిద్దిపేటను మేటిగా నిలిపిన నాయకుడితోనే మేముంటామన్నారు.

జై కొట్టిన జేపి తండా

నంగునూరు మండలం జేపి తండా హరీష్‌రావుకే మా మద్ద తంటూ జై కొట్టింది. ముక్త కంఠంతో తమ ఓట్లన్నీ హరీష్‌రావుకే అంటూ ఏకతాటిపైకి వచ్చి తీర్మానం చేసింది. జెపి తండాతోపాటు తిమ్మాయిపల్లి, భాషగూడెం గ్రామంలోని ఆయా కుల సంఘాలు మంత్రి హరీష్‌రావుకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేసి మండల పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పిటిసి తడిసిన ఉమ, రాష్ట్ర ఆయిల్‌ఫామ్ వెల్ఫేర్ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డిలకు అందజేశారు.

మనలో మనకే పోటీ

ప్రత్యర్థి మనకు పోటీ కాదని, మనలో మనకే పోటీ అని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో కన్నా 24వ వార్డే పోలింగ్ శాతం ముందు నిలవాలన్నారు. గురువారంనాడు వార్డులోని బూత్ కన్వీనర్లు, వంద ఓట్ల ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులతో కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, గుండ్ల యోగేందర్, ఎడ్ల అరవింద్‌రెడ్డిలతోపాటు సమావేశంలో పాల్గొన్నారు. గెలుపుపై ఎలాంటి అపనమ్మకం లేదని, దేడ్‌లాఖ్ మెజార్టీ లక్ష్యంగానే పని చేయాలని సూచించారు.

భక్తుల కల్పతరువుగా శ్రీపాద సిద్ధేశ్వరాలయం

- చర్విత మీడోస్‌లో ప్రత్యేక పూజలు

సిద్దిపేట, నవంబర్ 02, మనం న్యూస్ ప్రతినిధిః భక్తుల కోరికలు నెరవేర్చే కల్పతరువుగా శ్రీపాద కార్య సిద్ధేశ్వర స్వామి దేవాలయం మారనుందని దత్తక్షేత్రం వ్యవస్థాపకులు కుప్ప శ్రీపాదశర్మ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని చర్విత మీడోస్‌లో రోబోటిక్ త్రిడి టెక్నాలజీతో నిర్మించిన దేవాలయంలో రాంపూర్‌లోని దత్త క్షేత్రం నుండి స్ఫటిక లింగం, దత్తాత్రేయ స్వామి విగ్రహాలను, దత్త పాదుకలను అంగరంగ వైభవంగా సిద్దిపేటకు తరలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను పూలరథంపై ఊరేగింపుగా భక్తుల భజనలతో, మహిళల మంగళహారతులతో దేవస్థానానికి తీసుకువచ్చారు.

నిబంధనలకు విరుద్ధంగా నగదు తరలింపు

- రూ.3 లక్షల 49 వేలు సీజ్ చేసిన పోలీసులు

మిరుదొడ్డి, నవంబర్ 02, మనం న్యూస్: ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదును తరలిస్తుండగా పట్టుకున్న సంఘటన మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల చౌరస్తాలో చోటు చేసుకుంది. నగదును సీజ్ చేయడంతోపాటు కేసు నమోదు చేసినట్లు ఫ్లైయింగ్ స్క్వాడ్ మల్లేశం, ఎస్ఐ నరేష్ తెలిపారు. అల్వాల చౌరస్తా వద్ద అధికారులు వాహనాల తనిఖీలు చేపట్టడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని జంగపల్లి గ్రామానికి నరసింహులు వాహనాన్ని తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనంలో రూ. 3 లక్షల 49 వేలు ఉండడంతో వాటికి ఎలాంటి రశీదు లేకపోవడంతో డబ్బులను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా డబ్బులను తీసుకువెళ్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎవరైనా మద్యం, డబ్బులు తీసుకువెళ్లినా, ఓటర్లకు పంచినా సమాచారం అందించాలన్నారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

మృతురాలి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

మిరుదొడ్డి, నవంబర్ 02, మనం న్యూస్: మిరుదొడ్డి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వంజరి అంతమ్మ కుటుంబాన్ని గురువారం బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 25 కిలోల బియ్యాన్ని ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ధర్మారం బాబు, బిఆర్ఎస్ నాయకులు ధర్మారం మల్లయ్య, ఎర్రోల్ల ఎల్లయ్య, నర్సింలు, బాబు, నర్సయ్య, గొల్ల రాములు, ఎలుముల శేఖర్, నేరెండ్ల పర్శరాములుతోపాటు తదితరులు ఉన్నారు.

జాతీయ యోగా పోటీలకు రాఘవాపూర్ విద్యార్థి ఎంపిక

సిద్దిపేట రూరల్, నవంబర్ 02, మనం న్యూస్: స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగా పోటీలో అండర్ - 14 విభాగంలో సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పడిగె అవినాష్ జాతీయ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు మంజుభార్గవి తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఎంపిపి శ్రీదేవి రాంచందర్‌రావు, ఎస్ఎంసి చైర్మన్ కనకరాజులు పిఈటి వెంకటస్వామిని అభినందించారు. ఈ జాతీయ పోటీలు వచ్చే నెలలో త్రిపుర రాష్ట్రం అగర్తలలో జరగనున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.

బీజేపి టికెట్ దక్కేదెవరికి?

- నాంచుతున్న అధిష్టానం
- అయోమయంలో బీజేపి క్యాడర్

సిద్దిపేట, నవంబర్ 02, మనం న్యూస్: బీజేపి మూడు విడతల అభ్యర్థుల లిస్టులో సిద్దిపేట పేరు లేకపోవడం స్థానిక క్యాడర్‌ను అయోమయానికి గురి చేస్తోంది. ట్రబుల్ షూటర్‌గా పేరున్న మంత్రి హరీష్‌రావు ఏకంగా ఆరుసార్లు అంతకంతకూ రికార్డు మెజార్టీతో గెలుస్తూ వచ్చి ఏడో మారు మరోమారు అభ్యర్థిగా నిలిచారు. ఈసారి బిఆర్ఎస్ ఏకంగా నేరుగా మెజార్టీపై ఫోకస్ పెడితే కనీసం ప్రతిపక్షాలు పోరాటాన్నైనా చేయగలుగుతాయా అన్న సందేహం వ్యక్తమవుతోంది. హరీష్‌రావులాంటి వ్యక్తిని ఢీ కొట్టేందుకు అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకోవాల్సిన ప్రతిపక్షాలు కనీసం అభ్యర్థిని కూడా ప్రకటించడంలో చేస్తున్న జాప్యం పట్ల స్థానిక క్యాడర్‌లో నిరుత్సాహం కలుగుతోంది. గురువారం రోజున విడుదలైన మూడవ జాబితాలో హుస్నాబాద్ పేరు రాగా మరోమారు సిద్దిపేట అభ్యర్థిని ప్రకటించకపోవడంపై క్యాడర్‌లో నిరుత్సాహం కలుగుతోంది. లిస్టు విడుదలయ్యే కంటే ముందు వరకు ప్రస్తుత జిల్లా సారథి దూది శ్రీకాంత్‌రెడ్డి పేరు ఖరారైనట్లు మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగినప్పటికీ లిస్టులో మాత్రం సిద్దిపేట పేరే లేకపోవడంతో కార్యకర్తలు ఉసూరుమన్నారు. నిన్న మొన్నటి వరకు ఖచ్చితంగా మూడవ విడత లిస్టులో సిద్దిపేట పేరుంటుందని భావించగా టికెట్ కోసం ప్రస్తుత జిల్లా సారథి దూది శ్రీకాంత్‌రెడ్డి, పట్టణంలో ఉన్న ఏకైక కౌన్సిలర్ కొత్తపల్లి వేణుగోపాల్, గాదగోని చక్రధర్‌గౌడ్ పేరు వినిపించగా మరో కోణంలో కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమ పేరు సైతం చర్చకు వచ్చింది. సీనియర్ల పేరు అటుంచి టికెట్ కోసం వీరి మధ్య హోరాహోరీగా తమకంటే తమకంటూ ఊహాగానాలు సాగినప్పటికీ చివరకు మొండిచేయి లభించింది.

పారాచూట్‌కే టికెట్ కావచ్చు

సిద్దిపేట అభ్యర్థి విషయంపై బీజేపి అధిష్టానం అత్యంత వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందా.. లేకుంటే అసలే పట్టించుకోవడం లేదా అనే అనుమానాలు రోజురోజుకు బలపడుతున్నాయి. సిద్దిపేట పక్కనే ఉన్న గజ్వేల్ నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఢీ కొనేందుకు ఏకంగా ఈటల రాజేందర్‌నే రంగంలోకి దించిన బీజేపి సిద్దిపేటలాంటి హరీష్‌రావు కంచుకోటను ఢీ కొట్టేందుకు మరెవరి కోసమైనా ఎదురు చూస్తుందా అన్న ప్రశ్న కూడా ఉత్పన్నమవుతోంది. లేదంటే ఎవ్వరికి టికెట్ ఇచ్చినా కనీస ప్రతిఘటన కూడా ఉండదని భావించి చివరి వరకు తూతూ మంత్రంగానే పేరును ప్రకటిస్తారా అన్న గుసగుసలూ వినిపిస్తున్నాయి.

చేజారుతున్న క్యాడర్

అభ్యర్థి ప్రకటన ఆలస్యమవుతున్న వేళ బీజేపి క్యాడర్ చేజారిపోతోంది. ఇప్పటికే గత మున్సిపల్ ఎన్నికల్లో బీజేపి అభ్యర్థులుగా బరిలోకి దిగిన వారిలో కొంతమంది ఇప్పటికే గులాబీ గూటికి చేరుకోగా నిన్నమొన్న మహిళా విభాగం సైతం కమలాన్ని వీడి గులాబీ తీర్థం పుచ్చుకుంది. ఇలాగే నాన్చివేత ధోరణి ప్రదర్శిస్తే బీజేపికి కనీస క్యాడర్ కూడా మిగలదనేది కరుడుగట్టిన కాషాయ నేతలు చెబుతున్న అభిప్రాయం. ఏది ఏమైనా బీజేపి అభ్యర్థి ప్రకటన ఆలస్యమవుతున్నకొద్దీ క్యాడర్ చేజారుతుందనేది మాత్రం కాదనలేని వాస్తవం. ఒకవేళ పారాచూట్‌కిచ్చినా ప్రభావం మాత్రం ఉండకపోవచ్చు. కనీసం ఇప్పటి వరకు కష్టకాలంలో పార్టీ జెండాను మోస్తున్న వారికే టికెట్ ఇస్తే కనీసం క్యాడర్‌లో కాసింత జోర్ పెరుగుతుందనేది మాత్రం కాదనలేని వాస్తవం.

యాదవులను మోసం చేయడం సరికాదు

- పూర్తి స్థాయిలో గొర్రెల పంపిణీ చేయాలి
- యాదవ సమ్మేళనం రాష్ట్ర అధ్యక్షులు మీసం నాగరాజు యాదవ్

సిద్దిపేట అర్బన్, నవంబర్ 02, మనం న్యూస్: పూర్తి స్థాయిలో గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి సిద్దిపేట నియోజకవర్గంలో యాదవులకు ఏసి కన్వెన్షన్ హాల్ కోసం ఐదు కోట్లు కేటాయించాలని యాదవ సమ్మేళనం రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ చేయకుండా డిడిలు కట్టించుకొని కాలయాపన చేస్తూ యాదవులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేవలం ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకు కోసమే యాదవులను వాడుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. గత ఆరు సంవత్సరాల క్రితం రాష్ట్రంలో ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేయదలచినప్పుడు సర్వే చేసి 7.30 లక్షల మంది లబ్ధిదారులను గుర్తించిందని, అందులో నుండి కేవలం 3.9 లక్షల లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేశారన్నారు. రెండో విడతగా లబ్ధిదారుల నుండి డిడి కట్టించుకున్న ప్రభుత్వం సుమారు రెండు సంవత్సరాలు అవుతున్నా పట్టించుకున్న పపాపాన పోవడం లేదన్నారు. సిద్దిపేట జిల్లా కూడా సుమారు 12 వేలకు పైగా డిడిలు కట్టించుకొని గొర్రెల పంపిణీని ఎందుకు చేయలేదో యాదవులకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో అన్ని కుల సంఘాల మాదిరిగా గొల్లకురుమలకు కూడా ఐదు కోట్ల రూపాయలతో ఏసి కన్వెన్షన్ హాల్ నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సమ్మేళనం రాష్ట్ర కార్యదర్శి కుమార స్వామి, నాయకులు జయంత్, చింతల రాజు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీల కార్యకలాపాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

- త్వరలోనే ఓటరు జాబితా అందిస్తాం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్

సిద్దిపేట, నవంబర్ 02, మనం న్యూస్: ప్రతినిధిః ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియలో జరిగే రాజకీయ పార్టీల వివిధ కార్యకలాపాలను తప్పనిసరిగా ముందస్తు అనుమతితోనే నిర్వహించాలని పార్టీల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సూచించారు. గురువారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని దుబ్బాక నియోజకవర్గంలో మూడు, గజ్వేల్ నియోజకవర్గంలో 10 పోలింగ్ స్టేషన్‌ల పేర్లలో మార్పుల గురించి రాజకీయ పార్టీల సభ్యులతో చర్చించారు. ఈసి మార్గదర్శకాల ప్రకారం ఓటరు లిస్టు త్వరలో అందిస్తామన్నారు. జిల్లాలో దివ్యాంగులు, 80 ఏళ్ల వయసు ఉన్న వారు ఫామ్ - 12 డి ద్వారా నమోదు చేసుకోవాలని సువిధ యాప్‌లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే నియోజకవర్గ ఆర్ఓ అనుమతి కోసం సంప్రదింపులు జరపాలని సూచించారు. ఈ సమావేశంలో దుబ్బాక, హుస్నాబాద్ ఆర్ఓలు గరీమా అగ్రవాల్, బెన్‌షాలమ్, ఆయా పార్టీల ప్రతినిధులు మోహన్‌లాల్, బోగి శ్రీనివాస్, ఎండి. మునీర్, మధు తదితరులు పాల్గొన్నారు.

సభలు, సమావేశాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

- మిరుదొడ్డి ఎస్ఐ నరేష్

మిరుదొడ్డి, నవంబర్ 02, మనం న్యూస్: పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దని మిరుదొడ్డి ఎస్ఐ నరేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభలు, సమావేశాలు నిర్వహించడానికి అనుమతులు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా భారీ డిజేలు ఏర్పాటు చేయవద్దన్నారు. డిజే సౌండ్ పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. మైక్‌సౌండ్ ఏర్పాటుకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

అల్పాహార పథకం ప్రారంభం

కొండపాక, నవంబర్ 02, మనం న్యూస్: మండల కేంద్రమైన కుకునూరుపల్లిలో అల్పాహార పథకాన్ని డిఈఓ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. గురువారం కుకునూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు ఇడ్లి, వడ, దోష, బజ్జీలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అల్పాహార పథకాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని, విద్యాభ్యాసంలో ముందుండాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆకాంక్ష సిద్ధికై యుగ తులసి పార్టీ

సిద్దిపేట అర్బన్, నవంబర్ 02, మనం న్యూస్: ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బతుకులు బాగుంటాయని భావించి ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా బలిదానాలు చేసుకుంటే నేడు ఆ కల నెరవేరలేదని తెలంగాణ అమరవీరుల కుటుంబాల రాష్ట్ర ఐక్య వేదిక అధ్యక్షులు రఘుమారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల కుటుంబాల ఐక్యవేదిక, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, తెలంగాణ జేఏసీ, యుగ తులసి పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్, కామారెడ్డిలో వందలాదిగా నామినేషన్‌లు వేయడానికి సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల, కామారెడ్డి రిటర్నింగ్ అధికారులను కలిసి నామినేషన్ పత్రాలను తీసుకోవడం జరిగిందన్నారు. యుగ తులసి పార్టీ అభ్యర్థిగా గజ్వేల్‌లో రఘుమారెడ్డి, సిద్దిపేటలో కమలాకర్‌రెడ్డి పోటీ చేయనున్నట్లు తెలిపారు. కల్వకుంట్ల కుటుంబాన్ని ఓడించి రాష్ట్రాన్ని రక్షించుకోవడం కోసం యుగ తులసి పార్టీని ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో అమరవీరుల కుటుంబ సభ్యులు మమత, సునీత, లింగమ్మ, సరిత, ఉద్యమకారులు శంకర్‌మోహన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

దేవుడు లేని ఊరు లేదు.... కేసీఆర్ పథకాలు లేని గ్రామం లేదు

- కాంగ్రెసోళ్లు కల్లేబోల్లి కథలు చెప్తారు వినకండి
- పెంబర్తి గ్రామం జనగామకు ముఖద్వారం
- కెసిఆర్ పంపిన మీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి
- పెంబర్తి ఎల్లంల గ్రామాలలో పల్లా ప్రచారం.. పల్లాకు జననీరాజనం

జనగామ, నవంబర్ 02, (మనం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్రంలో దేవుడు లేని గ్రామాలు ఎలాగైతే ఉండవో కెసిఆర్ పథకాలు అందని గ్రామం ఎక్కడ వెతికినా దొరకదని జనగామ టిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ మండలం సిద్ధంకి, ఎల్లంల, గ్రామాలలో టిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్రామ గ్రామాన పల్లాకు బోనాలు కోలాటాలతో మహిళలు, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలు త్వరలోనే పూర్తి చేసుకుందామని అన్నారు.

ఎన్నికల సమయంలో కనబడుతున్న కాంగ్రెస్ నాయకులు కథలు చెబితే నమ్మవద్దని నమ్మితే తెలంగాణ రాష్ట్ర అభివద్ధి కుంటుపడుతుందని అన్నారు. శారీర దారుఢ్యం కోసం గ్రామాల్లో నిర్మాణం చేసుకుంటున్న క్రీడా ప్రాంగణాలను సొంత పైసలు పెట్టి అభివృద్ధి చేసుకుంటానని అన్నారు. త్వరలోనే డబల్ బెడ్ రూమ్ లోని మౌలిక సదుపాయాలను పూర్తి చేసుకుంటామని అన్నారు. మన ఊరి మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలను అభివద్ధి చేసుకుందామని అన్నారు. ప్రజారోగ్యం కోసం గ్రామంలో పల్లె దవఖానలను తీసుకొచ్చే బాధ్యత నాదని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం అధిష్టానం వద్ద ప్రత్యేక పండుగ తీసుకొస్తామని అన్నారు. పద్మశాలీల కోసం చేనేత బీమాతో పాటు రంగును రసాయనాలను 50 శాతం సబ్సిడీ కింద ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నారని అన్నారు. అభివృద్ధి చేస్తున్న కేసీఆర్‌ను దీవించే బాధ్యత మీదని అలాగే మీ భాగోగులను చూసుకునే బాధ్యత మాదని అన్నారు. జనగామకు వచ్చిన దళిత బంధు పథకాన్ని మరో రెండింతలుగా తీసుకువచ్చే బాధ్యత నాదని అన్నారు. నిరుద్యోగులున్న ఈ ప్రాంతాన్ని నిరుద్యోగ నిర్మూలన కోసం ఇండస్ట్రీని నెలకొల్పుకుంటామని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను త్వరలోనే తెచ్చుకుందామని అన్నారు. ఫామ్ ఆయిల్ ఇండస్ట్రీ రైస్ ఇండస్ట్రీ, నిరుద్యోగ నిర్మూలన కోసం ఐటి అబ్‌ను తెచ్చే ప్రయత్నం చేస్తామని అన్నారు. నర్సింగ్ పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాలలను నిర్మాణం చేసుకుందామని హామీ ఇచ్చారు. ఆసరా పెన్షన్లను ఐదువేల రూపాయలకు పెంచుకుందామని అలాగే దివ్యంగులకు కూడా 6 వేల రూపాయల పెన్షన్ పెంచుకునేందుకు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. సౌభాగ్య లక్ష్మి కింద 3000 రూపాయలను అందించబోతున్నారని అన్నారు. గ్రామంలో ప్రతి వారికి సంక్షేమ పథకం అందే విధంగా కేసీఆర్ నిర్ణయం తీసుకుంటున్నారని అన్నారు. ఇంతకుముందు ఉన్న పెన్షన్ కంటే మూడు, నాలుగు రెట్లుగా పెంచింది కేసీఆర్ మాత్రమేనని అన్నారు. ఇంతకుముందు పోగొస్తే కళ్ళకు నీళ్లు వచ్చేది కానీ కట్టెల పొయ్యి లేకున్నా గ్యాస్ ధర పెరగడంతో కన్నీళ్లు పెట్టుకుంటున్నారని అన్నారు. ఎన్నికల తర్వాత గ్యాస్ బండకు 400 రూపాయలు మాత్రమే ఉంటుందని అన్నారు. ఎన్నికల తర్వాత అందరికీ సన్న బియ్యం అందిస్తామని, అన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి దీపిక, బాల్నే సిద్దులు విజయ, సర్పంచ్ ఆంజనేయులు వీరేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ పంపించిన రామ భానం పల్లా రాజేశ్వర్ రెడ్డి

ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

అభివృద్ధికి మారుపేరైన పల్లా రాజేశ్వర్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా జనగామ అభ్యర్థిగా పంపించాడని ఇందుకు అభివృద్ధి కోసం భారీ మెజార్టీతో పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే జనగామను రాష్ట్రంలో నంబర్ 1 గ నిలుపుతాడని అన్నారు. గ్రామాలు అభివృద్ధి కావాలంటే కెసిఆర్ పంపించిన పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు.

ఉదయం కాంగ్రెస్.. సాయంత్రం బిఆర్ఎస్ పార్టీ

- పూటకో పార్టీ మారుతున్న ఓటర్లు
- పరేషాన్‌లో రాజకీయ నాయకులు

లింగాల ఘణపురం, నవంబర్ 02, (మనం న్యూస్) : గ్రామాలల్లో ఓటర్లు రాజకీయ నాయకులను పరేషాన్ చేస్తున్నారు ఉదయం ఒక పార్టీ సాయంత్రం అయ్యేసరికి మరొక్క పార్టీ మారుతున్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వేళ్ళితే మండల కేంద్రంలోని హమాలీ కార్మికులైన బోయిని కుమార్, బోయిని శంకర్, ఎడ్ల వెంకటేష్, సోమ ఎల్లయ్య, ఏదునూరి మల్లేశం అనే వీరు ఉదయం జనగామ పట్టణంలోని ఓ పంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. ఈ విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ నాయకులు సాయంత్రం హమాలి కార్మికులను తీసుకువచ్చి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్పించుకున్నారు. వీరంతా మా పార్టీ వారే కానీ కాంగ్రెస్ నాయకులు తీసుకువెళ్లి పార్టీ కండువాలు కప్పారని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. ఇట్టి విషయం పై కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివ కుమార్ మాట్లాడుతూ వారు స్వచ్ఛందంగా వచ్చి మా పార్టీలో చేరినారు అని, అలాగే పార్టీలో చేరే క్రమంలో జై కాంగ్రెస్ అని కూడా అన్నారని తేలిపారు. దానికి సంబంధించిన వీడియోలు కూడా ఉన్నాయని తేలిపారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం

టేకుమట్ల, నవంబర్ 02, (మనం న్యూస్): భూపాలపల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామ శివారులోని అమ్మ గార్డెన్లో బిజెపి మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూత్, ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె హాజరై మాట్లాడుతూ భూపాలపల్లిలో ఈసారి ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో కుటుంబ పాలన నడుస్తుందని అన్నారు. ఈసారి ఓటుతో తెరాసకు బుద్ధి చెప్పాలని అన్నారు. గండ్ర వెంకటరమణరెడ్డి, గండ్ర సత్యనారాయణ రావుకు ఓటు వేసి ప్రజలు మోసపోవద్దని అన్నారు. నిలకడ లేని వ్యక్తులకు అధికారం ఇస్తే దోచుకతింటారని పొరపాటున ఓటు వేస్తే గండ్ర సత్యనారాయణ రావు టిఆర్ఎస్ పార్టీలో చేరుతారని మళ్ళీ ఇద్దరు గండ్ర లు ఒకటే అవుతారని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీలోకి వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన కొంతమంది మహిళలు వివిధ పార్టీ నాయకులు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నాగపూరి రాజమౌళి, చదువు రాంచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, బండారి సమ్మయ్య, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కోలుగురి రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ నేత గాజుల మల్లయ్య గౌడ్ చూపు ఎటువైపో..?

- వలసవాదుల అవమానాలు భరించలేకే పార్టీ మారనున్నారా..?

మొగుళ్లపల్లి, నవంబర్ 02, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించినప్పటి నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీలో చేరి, 2001 సంవత్సరం నుండి 2016 సంవత్సరం వరకు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా, అనంతరం మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ పార్టీ ప్రతిష్టతకు విశేష కృషి చేసిన గాజుల మల్లయ్య గౌడ్ చూపు ఎటువైపోనని మండలంలో చర్చించుకుంటున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామానికి చెందిన గాజుల మల్లయ్య గౌడ్ సమైక్యాంధ్రలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై పోరాడేందుకు నాటి ఉద్యమ నేత ముఖ్యమంత్రి కేసీఆర్ స్థాపించిన టిఆర్ఎస్ పార్టీలో 2001 సంవత్సరంలో చేరారు. అప్పటినుండి తెలంగాణ ఉద్యమ నేతగా పేరొంది గ్రామంలోని యువకులను, రైతులను, మహిళా సోదరీమణులను, విద్యార్థులను ఇలా అన్ని వర్గాలకు చెందిన ప్రజలను కలుపుకొని పోయి తెలంగాణ ఉద్యమాన్ని పటిష్టం చేయడంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ప్రధాన అనుచరుడిగా గ్రామంలో పేరు సంపాదించుకున్నారు. కానీ ప్రస్తుతం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరినప్పటి నుండి తనకు పార్టీలో తగిన గుర్తింపు లేక పోవడం, పార్టీలో అవమానాలు జరగడంలాంటివి భరించలేక ఆయన పార్టీని వీడెందుకు సిద్ధమైనట్లు తన అనుచరుల ద్వారా తెలిసింది. గాజుల మల్లయ్య గౌడ్ కు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రజా ప్రతినిధులతో పాటు తెలంగాణ ఉద్యమకారులతో సత్సంబంధాలు కలిగి ఉండడం, పర్లపల్లి గ్రామంలో మంచి పట్టు ఉండడంతో ఆయన పార్టీ మారితే ఎమ్మెల్యే గండ్రకు భారీ షాక్ తగిలే ప్రమాదం ఉంది. ఆయనతో కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.

బిఆర్ఎస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా రాజనాల శ్రీహరి నేడు నామినేషన్

వరంగల్, నవంబర్ 02, (మనం న్యూస్) : నేడు 3/11/2023 శుక్రవారం రోజున ఉదయం 10:30 నిమిషాలకు వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్‌లో వరంగల్ తూర్పు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నుండి రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి తెలిపారు. వ్యాపారస్తులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, కుల సంఘాల నాయకులు, చిన్ననాటి మిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ మున్సిపాలిటీ కార్పొరేషన్‌కు వచ్చి తనను ఆశీర్వదించాలని కోరుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

- వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ, నవంబర్ 02, (మనం న్యూస్) : మన పిల్లల భవిష్యత్తు కోసం, కబ్జాలు లేని నగరం కోసం, దౌర్జన్యం లేని పాలనకో, వరద ముంపు లేని వరంగల్ పశ్చిమ కోసం కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని హన్మకొండ 54 వ డివిజన్ ప్రజాదీవన పాదయాత్రలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజాదీవెన పాదయాత్ర పాత ఆర్‌టిఏ ఆఫీస్ దగ్గర నుండి ప్రారంభమై టివి 9 ఆఫీస్, సాయినగర్, ప్రేమ టనగర్, స్వామి గణపతి టెంపుల్, మీదుగా సాగి పోచమ్మకుంట వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ నగరం బిఆర్ఎస్ పాలనలో 20 ఏళ్ళు వెనక్కి వెళ్ళింది. కేసీఆర్ ఇస్తానన్న నిధుల్లో ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా జాప్యం చేశారు. వరంగల్ నగర అభివృద్ధి చేయాల్సిన నిధుల్లో 30 శాతం కమీషన్ ఇస్తూ కార్పొరేట్ వ్యవస్థకు కాంట్రాక్టర్లకు అప్పనంగా అప్ప చెబుతున్నారు. స్మార్ట్ సిటీ నిధుల్లో జరిగిన అవకతవకలను బహిర్గతం చేస్తాను. ఈ ప్రాంతంలో అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులను, విద్యార్థులను డ్రగ్స్ గంజాయి వ్యసనానికి బానిసలుగా చేసి విచ్చల విడిగా మత్తు పదార్థాలు అమ్మకాలను పెంచి పోషిస్తున్నారు. నేను గెలిచినా వెంటనే నగరంలో పేరుకు పోయిన డ్రగ్స్ మాఫియాను సమూలంగా నిర్మూలించేందుకు సాయశక్తుల కృషి చేశాను. కట్టించి పక్కకు పెట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నేను గెలిచిన మరుక్షణమే అర్హులైన పేద ప్రజలకు పంపిణి చేస్తాను. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొండుక ప్రదీప్ కుమార్, వరంగల్ పార్లమెంట్ అబ్జర్వర్ రవీంద్ర ఉత్తం రావు దాల్వి, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, టిపిసిసి అధికార ప్రతినిధి కూచన రవళి, కూర వెంకట్, గుంటి స్వప్న, వరుణ్ గౌడ్, నల్ల సత్యనారాయణ, సిరబోయిన సతీష్, నిఖిల్ కుమార్, శ్యాం, డి సుమన్, డి మహేష్, సి.హెచ్ ప్రశాంత్, రాజి రెడ్డి, రమేష్, సునీల్, రహీ మున్నిసా బేగం విష్ణువర్ధన్ రెడ్డి, గోదా రెడ్డి, బంక సరళ, డాక్టర్ రామకష్ణ, డాక్టర్ పులి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ కాళి ప్రసాద్ రావు

- పరకాలలో సంబరాలు జరుపుకున్న బిజెపి శ్రేణులు

పరకాల, నవంబర్ 02, (మనం న్యూస్) : పరకాల నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ కాళీ ప్రసాద్ ను ప్రకటించడంతో గురువారం రోజు పరకాల పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి పార్టీ బిసి ముఖ్యమంత్రిని ప్రకటించడంతో తెలంగాణ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టి, బీసీ ప్రజలందరూ ముక్తకంఠంతో రాష్ట్రంలో బిజెపి పార్టీని గెలిపించిన కృషి చేస్తున్నారు. అందులో భాగంగా పరకాల నియోజకవర్గంలో సైతం బీసీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ పేరు ప్రకటించడంతో పరకాల బహుజనులందరూ ఎమ్మెల్యేగా బీసీ అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ ను గెలిపించేందుకు సిద్ధమయ్యారని రాబోయే ఎన్నికల్లో పరకాలలో గెలిచేది బిజెపి పార్టీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శిలు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, మోర్చాల అధ్యక్షులు గోనెల నరసింహ, ఆకుల రాంబాబు, పాలకుర్తి ప్రతాపు, నాయకులు ధర్నా నారాయణదాసు, దుబాసి వెంకటస్వామి, బూత్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు, పిట్ట కిషోర్, ముత్యాల దేవేందర్, బలభద్ర రాజు, ఒంటేరు వీరేష్, పుల్లట్ల కపేందర్ రెడ్డి, చెరిపల్లి సునీల్, చెక్క నాగరాజు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

- కలవర పడుతున్న బిజెపి, బిఆర్ఎస్

స్టేషన్ ఘన్పూర్, నవంబర్ 02, (మనము న్యూస్) : ఘన్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు మొదలయ్యాయిదీంతో బిజెపి బిఆర్ఎస్ పార్టీలో కొంత కలవరం మోపింది భారత రాష్ట్ర సమితి పార్టీలో ఉన్న నాయకులు ఇటీవల కడియం శ్రీహరితో మొన్నటి వరకు ప్రచారంలో తిరిగినటువంటి నాయకులు ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో సింగపురం ఇందిర నాయకత్వంలో చేరడంపై గ్రామస్థాయిలో కొంత నిరుత్సాహ పడుతున్నారు. ఈ చేరికలు కడియం శ్రీహరి పైన లేక బిఆర్ఎస్ పార్టీ పైన వ్యతిరేకత కాదని గ్రామస్థాయిలో ఉన్న నాయకుల పైన వ్యతిరేకత తోటే చేరికలు జరుగుతున్నాయి అంటూ కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు కొందరు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే చాలా రోజుల నుండి కడియం శ్రీహరితో పని చేశామని బిఆర్ఎస్‌లో పనిచేశామని ఇటు రాజయ్యకు టికెట్ రాకపోగా కడియం శ్రీహరి పక్కనే ఉన్న నాయకులు మాపైన పెత్తనం చెలాయించడం మాకు నచ్చడం లేదని అదే విధంగా కొంతమంది నాయకులు గ్రామస్థాయిలో సమావేశాలు జరుగుతున్న సందర్భంలో మమ్మల్ని పిలవడం లేదని వ్యక్తిగత పోకడలో పోవడం వల్లనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. మొన్నటికి మొన్న లింగాల ఘన్పూర్ మండలానికి చెందిన దాదాపు 100 మంది అదేవిధంగా స్టేషన్ ఘన్‌పూర్ మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘానికి చెందిన మహిళలు వారితో పాటు మరికొందరు 500 మంది జనగామ జిల్లా జడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి సొంత గ్రామం రాజవరంలో కాంగ్రెస్ పార్టీలో వివిధ కులాలకు చెందిన వ్యక్తులు కాంగ్రెస్ పార్టీలో దాదాపు 500 మంది చేరారు. అదేవిధంగా గత కొంతకాలంగా వివిధ పదవులు అనుభవించిన బిఆర్ఎస్ పార్టీలో ఉన్న నాయకులను కూడా స్వయంగా ఇందిర కలవడం వలన వారి ఇళ్లలోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ విధానాలను చెప్పి గ్రూపు తగాదాలు లేవంటూ నచ్చచెప్పుతూ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారు. దీని వెనకాల కాంగ్రెస్ నాయకత్వం స్పష్టమైన హామీలు ఇస్తున్నట్లు వారు తెలిపారు. మరి కొంతమంది సర్పంచులు కూడా కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు త్వరలోనే వారిని కూడా కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకుంటామని నామినేషన్ వేసిన తరువాత తప్పకుండా వారిని కలుస్తూ కాంగ్రెస్ పార్టీలో పనిచేసే విధంగా వివిధ మండలాలు చెందిన పార్టీ అధ్యక్షులతో, ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి వారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇందిర మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేక విధానాలు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను దష్టిలో పెట్టుకొని చాలామంది పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర నాయకత్వం ఎప్పటికప్పుడు నియోజకవర్గాల పనితీరును గమనిస్తున్నదని రేవంత్ రెడ్డి నాయకత్వంలో తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని భారత రాష్ట్ర సమితి నాయకులు కాంగ్రెస్ నాయకులను మభ్యపెడుతూ లేనిపోని అపోహలను సష్టిస్తూ పార్టీలోనికి తీసుకునే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని నాయకులు వెళ్లినంత మాత్రాన కాంగ్రెస్ ఓటమి జరగదని ఇది గుర్తుంచుకోవాలని ఆమె తెలిపారు. ఆ ఇద్దరి నాయకులతో ఈ నియోజకవర్గంలో పట్టిన చీడ వదులుతుందని ఆమె తెలిపారు.

హర్షద్వానాలతో హోరెత్తిన హస్తం అభిమానులు

- కారు ఖాళీ .... చేయ్యి ఊపుతో దొంతి గెలుపు ఖాయం అంటున్న ప్రజలు

నర్సంపేట, నవంబర్ 02, (మనం న్యూస్) : నర్సంపేట నియోజవర్గంలో ఖానాపూర్ మండలంలోని గొల్లగూడెం తండా, బుధరావుపేట గ్రామం నుండి 150 కుటుంబాలు బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరినారు. బోటి మీది తండా తుండా సర్పంచ్ తారమ్మ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలకులు బెదిరించి, ప్రలోభాల గురిచేసి కేసుల పాలు చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తే మా రైతులకు ఇవ్వకుండా, మా తండావాసులపై హక్కు పత్రాలను దొంగిలించారని 33 మందిపై కేసులు పెట్టించి తిరిగి రైతుల వద్ద ఉన్న హక్కు పత్రాలను తీసుకువెళ్లిన ఘనత ఎంపీపీ ప్రకాష్ రావుకి దక్కిందన్నారు. తెలంగాణ వస్తే తండావాసులు అభివద్ధి చెందుతారు అనుకుంటే అభివద్ధి లేక తండావాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దొరల ప్రభుత్వము అలాంటి ప్రభుత్వాన్ని బొంద పెట్టాలని అన్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి గెలిచే వరకు అహర్నిశలు కష్టి చేసి మా హక్కు పత్రాలను తిరిగి తెప్పించుకుంటామని వాగ్దానం చేశారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి మాధవరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ప్రత్యేక రాష్ట్రంలో మన నీళ్లు మాకే, మా ఉద్యోగాలు మాకే, మా నిధులు మాకే ఉంటాయని తెలంగాణ ప్రజలు అభివద్ధి చెందుతారని ఆలోచనతో సోనియమ్మ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి బిఆర్ఎస్ ప్రభుత్వానికి అప్పగిస్తే అభివద్ధి చేయక అప్పులపాలు చేసి ప్రజలను బెదిరించి, వారిపై కేసులు పెట్టి మళ్లీ అధికారంలోకి రావాలని అనుకుంటున్నారు కేసీఆర్ మాటలు వినే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరని ఇందిరమ్మ పాలన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఇందిరమ్మ పాలన అధికారంలోకి రాగానే సోనియమ్మ చెప్పిన ఆరు గ్యారంటీలను వంద రోజులలో అమలు చేస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాగానే వ్యవసాయ భూమి ఉన్న ప్రతి ఒక్కరికి హక్కు పత్రాలు ఇచ్చి, ఇందిరమ్మ భరోసా ఏర్పాటు చేస్తామని, పేదవారికి ఇల్లు కట్టుకునే విధంగా ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని తెలియజేశారు. నియోజవర్గ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బెదిరించినా, భయభ్రాంతులకు గురిచేసినా తల ఒగ్గకుండా గెలిచే విధంగా ఒక సైనికుడిలా పనిచేసి హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరినారు. బోటి మీది తండా సర్పంచ్ తారమ్మ కిషన్ పాటు 70 కుటుంబాలు బుధరావుపేట గ్రామంలో 80 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజవర్గ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, యూత్ అధ్యక్షులు ఎలగందుల రాజు, మండల నాయకులు రత్నాకర్, ముస్తఫా, రాజు, సాగర్, సాంబయ్య, లాలు తోపాటు పలువురు పాల్గొన్నారు.

మీ అభిమానాన్ని చూస్తే నా గెలుపు ఖాయం అనిపిస్తుంది

- విజయయోత్సవ ర్యాలీ లా ఉంది : ఎమ్మెల్యే చల్లా

నడికూడ, నవంబర్ 02, (మనం న్యూస్) : పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లి, నార్లాపూర్, చర్లపల్లి గ్రామాలల్లో పరకాల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గురువారం ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ అభిమానాన్ని చూస్తే నా గెలుపు ఖాయంగా, విజయయోత్సవ ర్యాలీగా కనిపిస్తుందని, ఎన్నికల రాగానే ప్రతిపక్ష పార్టీలు వస్తాయని వారి మాటలు నమ్మి పోసమొవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దొర పాలనకు చరమగీతం పాడుదాం

- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయం
- వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్

కోటపల్లి, నవంబర్ 02, (మనం న్యూస్) : దొర పాలనకు చరమగీతం పాడేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అభిమానులు నాయకులు నడుం బిగిస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీ మంత్రి వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం అసెంబ్లీ సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోటపల్లి మండల పరిధిలోని నాగసన్ పల్లి తండా, నాగసన్ పల్లి, కరీంపూర్, జిన్నారం గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజల రక్తాన్ని పీల్చుకుతిన్న కెసిఆర్ ప్రభుత్వానికి త్వరలో జరగబోయే ఓటుతో గట్టి బుద్ధి చెప్పాలని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి, డిసెంబర్ 9వ తేదీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలన చేసిన ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. నేడు కేవలం పింఛన్ కోసమే మనం ఓటు వేసి బిఆర్ఎస్ ను గెలిపిస్తే మీ పిల్లల జీవితాలు బుగ్గిపాలు కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకేసారి రైతు రుణమాఫీ రెండు లక్షలు చేస్తామన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలుపరుస్తామన్నారు. నాగసన్ పల్లి మాజీ సర్పంచ్ లక్ష్మి మల్లారెడ్డిని కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానంఎన్నికల ప్రచారంలో భాగంగా నాగసన్ పల్లి మాజీ సర్పంచ్ లక్ష్మి మల్లారెడ్డి దంపతులను అయన కలిసి కాంగ్రెస్ పార్టీ లోకి రావాలని ఆహ్వానించారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందిస్తూ. తమ అనుచర వర్గం తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ నాయక్, మైనార్టీ అధ్యక్షుడు అయూబ్ ఆన్సరీ, మాజీ మండల అధ్యక్షులు వాహద్ మియా, నాయకులు రాము నాయక్, రమేశ్ నాయక్, కార్యకర్తలు, అభిమానులు పాలుగోన్నారు.

తాండూరులో బిఆర్ఎస్ పార్టీకి తిరుగు లేదు

- ఎమ్మెల్యే మాతృమూర్తి జడ్పిటిసి ప్రమోదిని రెడ్డి

కోటపల్లి, నవంబర్ 02, (మనం న్యూస్): తాండూర్లో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదని రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుస్తానని ఎమ్మెల్యే పైలే రోహిత్ రెడ్డి మాతృమూర్తి ప్రమోదిని రెడ్డి అన్నారు. ఈరోజు కోటిపల్లి మండలం ఓగులాపూర్ మరియు ఇందోల్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కేసీఆర్ సర్కార్ గత పది సంవత్సరాలుగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ రోహిత్ రెడ్డి చేసిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రోహిత్ రెడ్డిని ఆశీర్వదించి తిరిగి గెలిపిస్తే గ్రామాలు కేసీఆర్ గారి ఆశీర్వాదంతో మరింత అభివృద్ధి పథంలో నడుస్తాయని ఈసందర్భంగా ఆమె అన్నారు. అంతే కాకుండా కేసీఆర్ గారి సర్కార్ రైతుల పక్షపాతి, మహిళా పక్షపాతి అని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. మన సర్కారు మళ్ళీ వస్తే సంక్షేమ పథకాలు ఇంకా పెరిగి ప్రజలకు మేలు జరుగుతాయని ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి విశేషమైన స్పందన లభించిందని ప్రజలంతా కూడా బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బయటి వ్యక్తులు కేవలం ఎన్నికల వరకు మాత్రమే వచ్చి మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని వారి మాటలను నమ్మకుండా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శోభారాణి, ఇందోల్ సర్పంచ్ రామచందర్, ఎంపిటిసి అంబికా రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్లు బందయ్య, రాములు,మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, కమ్మరి శివానందం, సీనియర్ నాయకులు పతంగిపాండు, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రావిరాల ఆనంద్, మండల ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి లాలప్ప, కో ఆప్షన్ హైమద్, మండల ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, తూర్పులింగారెడ్డి, డైరెక్టర్లు అనిల్, నారాయణ, సీనియర్ నాయకులు సదానందం, సమ్మప్ప శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో పైలెట్ ప్రచార జోరు

- ప్రతి పక్షాల బేజారు

పెద్దేముల్, నవంబర్ 02, (మనం న్యూస్) : తాండూర్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచార యాత్రలో పాల్గొన్న తాండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి. గురువారం పెద్దేముల్ మండలం. బాయిమీది తండా ఊరేంటి తాండ.ఆడిచర్ల.రామ్ సింగ్ తండా. పాషాపూర్. గ్రామంలో తాండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి పంజాగుల రోహిత్ రెడ్డి. ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంజాగుల రోహిత్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో జరిగిన తాండూర్ నియోజకవర్గ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలలో తాండూర్ ముందుండన్నారు. నేను ఎమ్మెల్యే గెలిచిన నాటి నుండి నేటి వరకు అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గంలో పర్యటించాని గ్రామమంటూ లేదని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తెలిపారు తాండూర్ నియోజకవర్గంనికి ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే తీసుకురాననీ నిధులు నేను తీసుకోవచ్చానని అన్నారు తాండూర్ నియోజకవర్గ డెవలప్మెంట్ కోసం 1680 కోట్ల నిధులతో ప్రతి గ్రామ పంచాయతీకి 50 లక్షలు నిధులతో గ్రామం అభివృద్ధి చేశామన్నారు బిఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు,ఎన్నికల తదనంతరం మ్యాని ఫెస్టోలో తాము చేపట్టబోయే అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ఆయా గ్రామాల్లో ప్రజలకు వివరిస్తూ ప్రచార జోరు పెంచగా ప్రతి పక్షాలు ప్రజలకు ఏం చెప్పాలో పాలుపోక బేజారవు తునాఖ్నియి. అన్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బిఆర్ఎస్. పార్టీ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు. పెద్దేముల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్. సర్పంచులు. ఆడిచర్ల జనార్దన్ రెడ్డి. జైరాం. ఎంపిటీసీ. గాజిపూర్ వెంకటేష్ చారి. ఎంపిటిసి దన్ సింగ్. పెద్దేముల్ సొసైటీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్. సీనియర్ నాయకులు రుక్మాపూర్ తోపోజి రమేష్. పెద్దేముల్. నరేష్ రెడ్డి. మొహమ్మద్ షీబ్లి. డివై ప్రసాద్. మాధవరెడ్డి. ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అనుమతులు రద్దు ?

- నిర్మాణ పనులు యధావిధిగా కొనసాగింపు టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు అందితే ప్రభుత్వ నిబంధనలు గోల్ మాల్ గోవిందా అయినట్లేనా ?
- అక్రమ భవన నిర్మాణాన్ని అడ్డుకునే అధికారులు ఎక్కడ ?



ఎల్బీనగర్ నవంబర్ 02, (మనం న్యూస్) : సరూర్ నగర్ టౌన్ ప్లానింగ్ విభాగంలో చెత్త కుప్పలా అవినీతి పెరిగిపోయింది ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణలే సరూర్ నగర్ సర్కిల్, చైతన్యపురి డివిజన్, ద్వారక పురం కాలనీ ఓ నిర్మాణ దారుడు ప్రభుత్వం నుండి మూడు అంతస్తులకు డొమెస్టిక్ తో కూడిన అనుమతులు తీసుకున్నారు అనంతరం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు సైట్ నీ పరిశీలించారు.. ఆ ప్రాంతం రోడ్ ఎఫెక్ట్ ఏరియా గా ఉండటంతో టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణ అనుమతులు రద్దు చేసారు.. సదరు నిర్మాణ దారుడు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ యధావిధిగా, ఏదేచ్ఛగా తన ఇష్టానుసారంగా సెల్లార్ తో కూడిన కమర్షియల్ భవనం నిర్మిస్తున్నారు.. ఈ భవన నిర్మాణ పనులు మెయిన్ రోడ్డులో కొనసాగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడని వైనం టౌన్ ప్లానింగ్ అధికారులకు చీకటి ముడుపులు అందితే గోల్ మాల్ గోవిందా అయినట్లేనా, అని సామాజిక కార్యకర్తలు వాపోతున్నారు అక్రమ నిర్మాణాల అనుమతులు, వివరాలు టౌన్ ప్లానింగ్ అధికారులను అడిగితే స్థానిక ప్రజా, ప్రతినిధుల పేర్లు చెప్పి కాలయాపన చేస్తున్న అధికారులు ఈ అక్రమ నిర్మాణం వెనుక ఉన్న ఆ కబంధహస్తాలు ఎవరివి అధికారుల, ప్రజా ప్రతినిధుల అధికారుల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి? సదరు నిర్మాణధారుడికి ప్రభుత్వ నియమ, నిబంధనలతో పని లేదా.. ఈ అక్రమ నిర్మాణాన్ని అడ్డుకునే టౌన్ ప్లానింగ్ అధికారులు లేరా? ఉన్నతాధికారులు కాస్త ఇటువైపు దృష్టి పెట్టండి.. ఈ అక్రమ నిర్మాణంపై మరో కథనంతో మీ ముందుకు మనం తెలుగు దిన పత్రిక.

గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ఇంటింట ప్రచారం

యాలాల్, నవంబర్ 02, (మనం న్యూస్): యాలాల్ మండల పరిధిలోనీ బెన్నూర్ దేవానూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి గడపగడపకు తిరుగుతూ టిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరిస్తున్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనంతయ్య బెన్నూరు గ్రామ సర్పంచ్ పటేల్ రెడ్డి ఎంపిటిసి లక్ష్మప్ప మాజీ మాజీ డైరెక్టర్ దేవనూర్ మెట్టి ఆశన్న ఎంపీటీసీ శరన్ అలాగే టిఆర్ఎస్ కార్యకర్తలు భారీగా ప్రచారం చేయడం జరిగింది.

మీ కోసం - మీ బిడ్డల భవిష్యత్తు కోసం రోహిత్ రెడ్డి అండగా ఉంటాడు

- కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీనీ గెలిపించండి
- ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే సతీమణి ఆర్తిరెడ్డి

తాండూరు, నవంబర్ 02, (మనం న్యూస్): మీ కోసం - మీ బిడ్డల భవిష్యత్తు కోసం రోహిత్ రెడ్డి అండగా ఉంటాడు...కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీనీ గెలిపించండి. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తాండూరు ఎమ్మెల్యే సతీమణి ఆర్తి రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలోని 1వ వార్డు, 24 వ వార్డులో ఆర్తి రెడ్డి పర్యటించారు. మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మి వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వీణ శ్రీనివాస్ చారి, వైస్ చైర్ పర్సన్ దీపా నర్సింలు, ఫ్లోర్ లీడర్ శోభారాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ పరిమళ రవీందర్, పట్టణ అధ్యక్షురాలు సంగీత ఠాకూర్ లతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ తోనే ప్రజలకు సుపరిపాలన, సంక్షేమం అందుతోందన్నారు. ఇవన్ని కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు.రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ సర్కారు రావాలంటే గులాబీ పార్టీని ఆదరించాలన్నారు. తాండూరులో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వాలి శాంతుకుమార్, ఎంపీటీసీ ప్రవీణ్ పటేల్, నాయకులు రాజన్ గౌడ్, సిద్ధలింగం, వెంకట సుబ్బయ్య, మహిళ నాయకులు అనిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

మృతుల అంత్యక్రియలకు ఎస్కేఆర్ ఆర్థిక సాయం

- పేదలకు ఎల్లవేళల యస్కేఆర్ ట్రస్ట్ సాయం
- గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి వెల్లడి

మర్పల్లి, నవంబర్ 02, (మనం న్యూస్): మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామంలో దాసరి పోచమ్మ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందింది.. అలాగే నర్సాపూర్ పెద్దతండాకు చెందిన బింల నాయక్ తల్లి సగిని బాయి 112 సంవత్సరాలు గురువారం మరణించింది. అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి అంత్యక్రియలకు ఒకరికి 5 వేల రూపాయల చొప్పున 10 వేల రూపాయలు పంపించగా అట్టి నగదును సొసైటీ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి స్థానిక సర్పంచ్ ధరమ్ సింగ్, వెంకట్ రెడ్డి తో కలిసి నర్సాపూర్ పెద్ద తండాలోని బింలనాయక్ ను ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల నగదును అందజేశారు. పంచలింగాల్ గ్రామంలో సర్పంచ్ సురేందర్ రెడ్డి మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్ర శేఖర్, గౌరయ్య, సంగయ్య, అంజయ్య గ్రామస్తులు పాల్గొన్నారు..

డిసెంబర్ 3న మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీదే విజయం

- జల్ పల్లి మున్సిపాలిటీలో బీజేపీలో చేరిన యువకులు
- శ్రీరామ్ కాలనీలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన శ్రీరాములు

ఎల్బీనగర్, నవంబర్ 02, (మనం న్యూస్): మహేశ్వరం నియోజకవర్గంలో డిసెంబర్ 3న కాషాయ జెండా ఎగురుతుందని నియోజకవర్గ బీజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీలో బీజేపీలో చేరిన యువకులు చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జల్ పల్లి మున్సిపాలిటీలో సమస్యలపై బీజేపీ ప్రశ్నించాకే మంత్రి సబితాఇంద్రారెడ్డి స్పందించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థపై పోరాటం చేసింది బీజేపీ నేతలే అన్నారు. ఎంఐఎంతో కుమ్మక్కు కావటం వల్లే సబితమ్మకు మంత్రి పదవి, అసదుద్దీన్ అనుచరుడికి జల్ పల్లి చైర్మన్ పదవులు వచ్చాయని ఆరోపించారు. బీజేపీలో చేరుతున్న స్థానికులను మంత్రి సబితమ్మ తనయుడు కార్తీక్ రెడ్డి భయభ్రంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. డిసెంబర్ 3న బీజేపీ ఘన విజయం సాధించాక వడ్డీతోసహా ఎంఐఎం, బీఆర్ఎస్ నేతలకు చెల్లిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కపిల్ గౌడ్, కౌన్సెలర్లు శ్రీధర్ గౌడ్, బుడమల యాదగిరి, శాంతకుమార్, గొరిగె మల్లేశ్, నర్సింగ్ గౌడ్, దీలిప్ గౌడ్, మురళీ, సంతోష్, నాగార్జున, మనోజ్, హరికృష్ణ, సుమీత్, రాజేందర్ సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని లిక్కర్ డాన్‌గా తయారుచేశారు

- మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి

ఎల్బీనగర్ నవంబర్ 02, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రాన్ని లిక్కర్ డాన్‌గా తయారు చేశారని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ఆరోపించారు.గురువారం సరూర్ నగర్ వీఎం హోమ్ లో వాకర్స్‌తో భేటీ అయ్యారు. శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ పాత సరూర్నగర్ మండలం బిడ్డగా ఆదరించాలని కోరారు. గెలిచిన ఓడినా అధికారం కోసం పార్టీ మారే సంస్కృతి బీజేపీ నేతలకు లేదన్నారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా నాయకులు ఆరుట్ల సురేష్, ప్రవీణ్, డివిజన్ అధ్యక్షులు సిద్దూ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, కట్టెల శివ, కిరణ్ రాజ్, జంగయ్య, పరమేశ్, కార్తీక్ సహా వీఎం హోమ్ వాకర్స్ అసోసియేషన్, సరూర్నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

దాడులు నీచ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్

- పారిజాత చిల్లర రాజకీయాలు మానుకోవాలి: ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ

ఎల్బీనగర్, నవంబర్ 02, (మనం న్యూస్): భౌతిక దాడులకు, నీచ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని, బడంగ్పేట్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పై చేసిన ఆరోపణలను వెంటనే వెనక్కి తీసుకోవాలనీ మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద శర్మ అన్నారు. గురువారం పారిజాత నర్సింహారెడ్డి ఇంటిపై ఐటి దాడులు జరుగుతే మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రోత్సాహంతోటే జరిగాయని ఆమె అనడంతో నిరసనగా ఆర్కే పురం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అరవింద శర్మ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిజాత ఇతరులపై బురదజల్లే వ్యవహారం మానుకోవాలని అన్నారు. ఐటీ దాడులు రాష్ట్ర పరిధిలో ఉండవని ఆ విషయం తెలుసుకొని మొదలు మాట్లాడాలని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై కూడా ఐటీ దాడులు జరిగాయని అన్నారు. దుబ్బాకలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడులు చేసిన నీచ సంస్కృతి కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో నీకు టికెట్ రావడం, రాకపోవడం మీ పార్టీ పంచాయతీని ఆ పంచాయతీని అందరికీ పూసి సానుభూతి పొందాలనుకోవడం సిగ్గుచేటు అన్నారు. మహేశ్వరం కాంగ్రెస్ టికెట్ కోసం రేవంత్ రెడ్డికి మీరు డబ్బులు ఇచ్చారని మీ సొంత పార్టీ నాయకులు ఆరోపణలు చేయడం అందరికి తెలిసిందేనని అన్నారు. అలా ఆరోపణలు చేయడంతోనే మీ పార్టీ ముఖ్య నాయకుడిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం నిజం కాదా అని అన్నారు. నియోజకవర్గంలో వందల కోట్లతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చేశారని, ఆభివృద్ధికి సాక్ష్యం నువ్వే అని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో బడంగ్పేట్‌లో ప్రతి కార్యక్రమంలో మంత్రితో కలిసి పాల్గొన్న నువ్వే రాజకీయం కోసం చిల్లర మాటలు మాట్లాడుతున్నావని అన్నారు. సబిత ఇంద్ర రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని, మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయబోతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, సీనియర్ నాయకులు జిల్లెల కృష్ణారెడ్డి, పారేపల్లి దయాకర్ రెడ్డి, కొండ్ర శ్రీనివాస్, దుబ్బాక శేఖర్, వెంకటేష్ గౌడ్, పెంబర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రెంటికి చెడ్డ రేవడేనా.....?

- ఇప్పటికే వామపక్షాలకు చేయి ఇచ్చిన.. కారు
- సిపిఐ రెండు స్థానాలు కేటాయింపు..... సిపిఎంతో పొసగని పొత్తు
- అంతర్మథనంలో కాంగ్రెస్ అధిష్టానం
- ఇప్పటి వరకు కాంగ్రెస్‌తో పొత్తులు కొలిక్కి రాని వైనం
- ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలనే యోచనలో హస్తం
- తెలంగాణలో 17 స్థానాలలో పోటీ చేస్తామంటు తాజాగా తమ్మినేని హెచ్చరిక

సూర్యాపేట, నవంబర్ 02, (మనం ప్రతినిధి): ఇండియ కూటమికి వామపక్ష పార్టీలు మద్దతు పలుకుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వామపక్షాలతో పొత్తు పెట్టుకునేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా షష్టం రోజులుగా హస్తీనాలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు పొత్తుల విషయమై ఇరు వామపక్షాల పార్టీలతో సమాలోచన చేస్తున్నాయి. కానీ నేటి వరకు కూడా కూటమి ఒక కొలిక్కి రాలేదు. దీంతో వామపక్ష పార్టీల క్యాడర్‌లలో అయోమయం చోటు చేసుకుంది. అయితే పొత్తులో భాగంగా ఇప్పటికే సిపిఐ పార్టీకి రాష్ట్రంలో రెండు స్థానాలు. కొత్తగుడెం, చెన్నూరులను కేటాయించారు. ఇక్కడివరకు బాగానే ఉన్న ఉభయ కమ్యూనిస్టులలో ఒకటైన. సిపిఎంకు సంబంధించిన పొత్తులపై నేటి వరకు స్పష్టత రాలేదు. దీనిపై సిపిఎం పార్టీ అగ్రనేత ఒకరు కారాలు మిర్యాలు నూరుతున్న పరిస్థితి కనిపిస్తుంది. దీనిని గమనిస్తున్న రాజకీయ పరిశీలకులు మాత్రం ఆ పార్టీ నేతల తీరును చూసి. కాంగ్రెస్‌తో పొత్తు కూడా. రెంటికి చెడ్డ రేవడేనా అనేలా మారనుందా. అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భాగంగా మిర్యాలగూడ అసెంబ్లీస్థానాన్ని సిపిఎంకు కేటాయిస్తామని హస్తం పార్టీ అధిష్టానం లీకులు ఇవ్వడంతో అదే నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి బిఎల్ఆర్ ఇటివల భారీ ర్యాలీ తీసి తనకు అధిష్టానం టికెట్ కేటాయించకుంటే స్వతంత్ర్య అభ్యర్థిగానైన బరిలోకి దిగుతానంటు సంకేతాలు ఇచ్చారు. అదేవిధంగా భద్రచలం, పాలేరు సీట్లలో ఒకటి కొరిన సిపిఎం పార్టీకి చివరి నిమిషంలో చేతులెత్తేసిన కాంగ్రెస్ పార్టీ వైరా స్థానాన్ని కేటాయిస్తామంటు తేల్చి చెప్పినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఇప్పటి వరకు కాంగ్రెస్‌తో పొత్తుల విషయం తేలకపోవడంతో సిపిఎం ఒంటరిగానే బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మిడీయాతో మాట్లాడుతూ. తాముతెలంగాణలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి పట్టున్న 17 అసెంబ్లీ సెగ్మెంట్‌లలో తమ అభ్యర్థులను బరిలో దింపుతామని, తేల్చి చెప్పడం కొసమేరుపు. మరోపక్క వామపక్ష పార్టీలలో ఒకటైన సిపిఎంకు ఎమ్మెల్సీస్థానాలను కేటాయించే యోచనలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సమాలోచన చేస్తున్నట్లు తాజా సమాచారం. ఈ నేపథ్యంలో సిపిఎం పార్టీ ఎట్టి పరిస్థితులలోనైనా రాష్ట్రంలో బహిరంగంగా జరిగే ఎన్నికల్లోనే తలబడేందుకు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది.

బిజెపితోనే రాష్ట్రం అభివృద్ధి

సూర్యాపేట టౌన్, నవంబర్ 02, (మనం న్యూస్): బిజెపితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సూర్యాపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. గురువారం నియోజకవర్గం పరిధిలోని పలు మండలాల బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఆ పార్టీలను వీడీ సంకినేని సమక్షంలో బిజెపి కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా సంకినేని మాట్లాడుతూ వలసలతో బిజెపికి జోరు రోజు రోజుకు పెరుగుతుందని, నమ్మిన ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే ఒక్క బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు అన్ని తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సూర్యాపేటకు అందిస్తానన్నారు. బిసిని సిఎం చేస్తానని చెప్పిన ఏకైక పార్టీ బిజెపినేనని ఉటంకించారు. పట్టణంలోని వస్త్రం తండ, ఆత్మకూర్ ఎస్ మండలం పాత సూర్యాపేట, ఏపూర్, కందగట్ల, పెన్‌పహాడ్ మండలం పరిధి, తాళ్ల కాంపాడు, వల్లభాపురం వంటి గ్రామాలలోని కార్యకర్తలు, నాయకులు బిజెపి కండువ కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

తిరుమలగిరి, నవంబర్ 02, (మనం న్యూస్): పట్టణంలోని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ నివాసంలో గురువారం మండల పరిధిలోని వెలిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూర్ అవిలయ్య, వీరమల్లుతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి ఎమ్మెల్యే గాదరి స్వయంగా గులాబి కండువ కప్పి సాదనంగా ఆహ్వానించారు. చేరిన వారిలో శ్రీరాములు, నరేష్, మైసయ్య, సమ్మయ్య, వీరసోములు, సైదులు, తదితరులు ఉన్నారు.

కేసీఆర్ సంక్షేమ పాలనను అందిస్తున్నారు

పెన్‌పహాడ్, నవంబర్ 02, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ప్రజా సంక్షేమ పాలన సాగిస్తున్నారని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సత్య గార్డెన్‌లో నిర్వహించిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మెళనంలో మాట్లాడుతూ. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రూ. 4 వేలను దివ్యాంగులకు పెన్షన్‌ను అందిస్తున్నామని, బిజెపి పాలిత రాష్ట్రంలో రూ. 6వందలనే అందిస్తుందని విమర్శించారు. దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని పెంచి తలెత్తుకునేలా సిఎం కేసిఆర్ చేశారని కొనియడారు. ఓటు అడిగే హక్కు కేవలం బిఆర్ఎస్ పార్టీకే ఉందని అన్నారు. అనంతరం దూపాడు, లింగాల, అనంతారం గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు 100 మంది మంత్రి సమక్షంలో గులాబి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమ్మాది బిక్షం, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ నశీం, సోమయ్య, వెంకట్‌రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, సీతారాంరెడ్డి, నాగేశ్వర్రావు, రాధకృష్ణ, గోపి, పరందాములు, వట్టెందు నర్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి

జాజిరెడ్డిగూడెం, నవంబర్ 02, (మనం న్యూస్): సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్ఐ బి.అంరెడ్డి అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం, కుంచమర్తి, అడివెంల, రామన్నగూడెం గ్రామాల్లో సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పిట్టల రవి, సాయుధ పోలీసులు పాల్గొన్నారు.

పేపర్ జిల్లా వాహన తనిఖీలో రూ. 8లక్షలు లభ్యం

నడిగూడెం, నవంబర్ 02, (మనం న్యూస్): వాహన తనిఖీలో భాగంగా గురువారం సాయంత్రం సమయంలో బరాఖత్‌గూడెం రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన డికొండ రంగయ్య కారులో రూ. 8లక్షలు తీసుకెళ్తుండగా ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున వారికి సంబంధించిన ఆధారాలు చూపించనందున వారికి సబంధించిన ఆధారాలు చూపించనందున వాటిని స్వాధీనపరుచుకొని ఫ్లయింగ్ స్కార్డుకి అప్పగించినట్లు ఎస్ఐ ఏం.ఏడుకొండలు తెలిపారు. తనిఖీలో పోలీస్ సిబ్బంది జగన్నాధం, సక్రునాయక్, నాగరాజు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- బీఆర్ఎస్‌లో భారీ చేరికలు
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

చింతలపాలెం, నవంబర్ 02, (మనం న్యూస్): మండల పరిధిలోని ఓజినేపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. అనంతర మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి పార్టీ కుటుంబాలను పరామర్శించారు. దొండపాడు గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన యాదవ కులస్తులు ఎమ్మేల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీ ఆర్ఎస్ పార్టీనే అని హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతిహమీని నెరవేర్చానన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దేవాలయంలో ఎమ్మేల్యే దంపతులు పూజలు. మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని గురువారం ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి- రజిత దంపతులు దర్శించుకుని ఆలయంలో నిర్వహించిన సహస్రనామ, గణపతి పూజ హోమంలో పాల్గొన్నారు.

మనుషుల అక్రమ రవాణాను నిరోదించడం అందరి బాధ్యత

తుంగతుర్తి, నవంబర్ 02, (మనం న్యూస్): ప్రజ్వల స్వచ్ఛంద హైదరాబాద్ మనుషుల అక్రమ రవాణాపైన అవగాహన కార్యక్రమ గురువారం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలలోని రీడింగ్ హాల్ నందు జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య ఈశిక్షణ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ ఈఅక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే అతి పెద్ద నేరంగా ఉంది. ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు గురి అవుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు దీనిపైన అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా ఉద్యోగం సినిమా అవకాశాల ద్వారా మోసం చేసి విదేశాలకు అమ్ముతున్నారన్నారు. నేటి కాంలో యువత మొబైల్ ఇంటర్నెట్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్‌కి గురవుతున్నారన్నారు. అనుమానస్పద వ్యక్తుల నుండి మెసేజ్ కాల్స్ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని గురియినా సందర్భాలలో1930 అనే టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. స్కూల్ పరిధిలో అవగాహన కల్పించి జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఈలైంగిక వ్యాపారానికి పేద, మద్య తరగతి మారుమూల గ్రామాల యువతులను ఉద్యోగం, సినిమా అవకాశాలు, డబ్బు ఆశతో మభ్యపెట్టి తీసుకెళ్లి వ్యభిచార గృహాలకు అమ్ముతున్నారు. అక్కడ వారు చాలా దుర్భర స్థితిలో చనిపోతున్నారు. ఈశిక్షణలో విద్యార్దులకు లఘు చిత్రాల ద్వారా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ప్రజల సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య, శివకుమార్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ శివ, ప్రన్సిపల్ నీలారాణి, ప్యాకల్టీ సరిత, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు న్యాయం జరగడం లేదు

పెన్‌పహాడ్, నవంబర్ 02, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో సామాన్య ప్రజలకు న్యాయం జరగడం లేదని సూర్యాపేట బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని మాచారం ధూపహాడ్, న్యూ బంజారా హిల్స్ తండా, పోట్లపహాడ్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజాసంగ్రామ యాత్రలో ఆయన మాట్లాడుతూ కోట్లడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకునే విధంగా పరిపాలన సాగటం లేదన్నారు. ప్రధాని మోది కేంద్ర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్నారన్నారు. కూలి నాలి చేసి సంపాదించిన డబ్బులను హైదరాబాద్‌లో ఉద్యోగాల కోసం కోచింగ్ తీసుకుంటున్న కొడుకులను ఖర్చు చేశారు. ఉద్యోగల కోసం లక్ష చేసి కోచింగ్ తీసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ వెయ్యకుండానే ప్రశ్నాపత్రాలను లీకేజ్ చేశారు. పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని 9సంవత్సరాలు గడుస్తున్న ఒక్కరికి కూడా ఇండ్లు ఇవ్వని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దుర్మార్గుడు మాట ఇచ్చి మాట తప్పిన సీఎం కేసీర్ను గద్దదింపాలంటే సూర్యాపేట ఉన్న మంత్రి జగదీష్‌రెడ్డిని ఓడించాలన్నారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు టీఆర్ఎస్ సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు వారి కుటుంబ సభ్యులకే వచ్చాయి. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందలేదు. తెలంగాణ ప్రభుత్వంలో సామాన్యుడికి న్యాయం జరగటం లేదు. జిల్లాలో మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసే పరిస్థితి సామాన్యుడికి లేదు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి 100 కార్యకర్తలకు బీజేపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోకల రాములు, మండల ఇంఛార్జి పోకల వెంకటేశ్వర్లు, గజ్జల వెంకట్‌రెడ్డి, తాళ్లపల్లి మధు, మామిడి సంద్య, గోపిగాని హరికృష్ణ, చెన్ను రమణారెడ్డి, తూముల సాయి పాల్గొన్నారు.

డాక్టరేట్ సాధించిన అంబేద్కర్‌ను సన్మానించిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు

జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 02, (మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి గొల్లబోయిన అంబేద్కర్‌కు ఉస్మానియా యూనివర్సిటి జియోగ్రఫీ విభాగంలో పీహెచ్‌డీ డాక్టరేట్ ప్రకటించారు. సూర్యాపేట రెవెన్యూ డివిజన్, నల్లగొండ జిల్లా తెలంగాణలో షెడ్యూల్డ్ కులాలు సామాజిక ఆర్థిక అభివృద్ధి యొక్క ప్రాదేశిక విశ్లేషణ అనే అంశాలపై ఓయు ప్రొఫెసర్ నాగేష్ ఆడిట్ సెల్ డైరెక్టర్ పర్యవేక్షణలో పరిశోధనకు గాను ఓయూ పరీక్షల విభాగం అంబేద్కర్‌కు డాక్టరేట్ ప్రకటించింది. ఈడాక్టరేట్ పట్టాను ఉస్మానియా యునివర్సిటి 83వ స్నాతకోత్సవా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ఓయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్, ఆడోబ్ సీతావో శాంతాను నారాయణ్ చేతుల మీదుగా పీహెచ్‌డీ డాక్టరేట్ అంబేద్కర్ అందుకున్నారు. ఈసందర్భంగా అంబేద్కర్‌ను ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు పగిళ్ల సైదులు, విశ్రాంత ఉపాధ్యాయులు జి. అక్కులు, ఎల్లెంల కొమిరెల్లి, మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రొఫెసర్ అనురాధ, బింగి కృష్ణమూర్తి, రింగు నరహరి, రెంటాల కర్ణాకర్, బైరెక నరేష్, ఉపాధ్యాయులు రత్నవత్ సుగుణ, జి. ఇందిరా, మధుసూధన్‌రావు, మంజుల, దడిపెల్లి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలి

సూర్యాపేట టౌన్, నవంబర్ 02, (మనం న్యూస్): గ్రామాలలో త్రాగు, సాగు, విద్యుత్ వంటి సమస్యలు లేకుండా సంబంధిత అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక అన్నారు. గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలో 1(ఆర్థిక, ప్రణాళిక), 7(పనులు), 2 (గ్రామీణాభివృద్ధి), 4 (విద్య, వైద్యం) స్థాయిసంఘ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గ్రామాలలోని సమస్యలను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని, ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సురేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీ ఇంచార్జ్‌లే కీలకం

సూర్యాపేట టౌన్ నవంబర్ 02 (మనం న్యూస్): రాబోయే ఎన్నికలో బిఎస్పీ గెలవలంటే బూత్ కమిటీ ఇంచార్జ్‌లే కీలకమని, ప్రతి ఒక్కరు పార్టీ గెలుపు కొరకు సైనికుల్లాగా పని చేయాలని ఆ పార్టీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన శ్రీకాంత్ చారీ బిఆర్ఎస్‌లో ఎలాంటి పదవి రాలేదని, మంత్రి జగదీష్‌రెడ్డి బంధువు కోటిరెడ్డికి ఎమ్మెల్సీ పదవి లభించిందని ఆరోపించారు. సూర్యాపేటలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణంలో రూ. 100 కోట్లు అవినీతికి గురి అయ్యాయని, మంత్రికి చిత్తశుద్ధి ఉంటే అవినీతిని నిరుపించుకోవాలని సవాల్ విసిరారు. దొరల పాలనకు చరమగీతం పాడాలంటే బిఎస్పీ గెలుపుకు ప్రతి ఒక్కరు సైనికుల్లాగా పని చేయాలన్నారు. ఈ పోరాటంలో పాల్గొంటున్న బూత్ స్థాయి కమిటీ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి భూక్యా కాంత, కౌన్సిలర్ ధరావత్ నీలాబాయిలింగానాయక్, సర్పంచ్ కేశబోయిన మల్లయ్య యాదవ్, జిల్లా నాయకులు చాంద్‌పాషా, మీర్ అక్బర్, నాగేశ్వర్రావు, శంకర్‌నాయక్, సూర సంధ్య, సుమన్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి మండల ఎస్టీయూ కార్యవర్గం ఎంపిక

గరిడేపల్లి, నవంబర్ 02, (మనం న్యూస్): గరిడేపల్లి మండల పరిధిలోని తాళ్ళ మల్కాపురం గ్రామంలో గురువారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బంధం వెంకటేశ్వర్లు, ఓరుగంటి నాగేశ్వ ర్‌రావుల ఆధ్వర్యంలో మండల ఎస్టీయూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షులు గా సత్తూరి భిక్షం, ప్రధాన కార్యదర్శిగా గొర్రె నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్‌గా పాలూరి అంజయ్య, కోశాధికారిగా బెక్కం రాంబాబులతో పాటు 20మంది కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ సంఘం నాయకులు కేవి. సత్యనారాయణ, వీరరాఘవలు, జానకిరెడ్డి, రామరావు, గోవిందయ్య, వీరస్వామి, లక్ష్మయ్య, రంగయ్య, భాగ్యరాణి, శ్రీలత, ఇందిరా, సీవిరావు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రిలో ముక్కోణపు పోటీ

- పోటీకి కమ్యూనిస్టులు రెడీ
- టిడిపి ఓటు బ్యాంక్ కాంగ్రెస్‌కు అనుకూలించేనా..!

భద్రాచలం, నవంబర్ 02, (మనం న్యూస్): భద్రాచలం నియోజక వర్గంలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ముక్కోణపు పోటీ రసవత్తరంగా మారనుంది. మొదట బీఆర్ఎస్ పొత్తు ఉంటుందని ఆశా భావం వ్యక్తం చేసిన కమ్యూనిస్టులకు అధికార పార్టీ నుంచి నిరాశే ఎదు రైంది. తర్వాత కాంగ్రెస్తో సై అనడానికి సిద్ధం అయినా... ఆ పార్టీ నుంచి ఇంతవరకు ఆహ్వానం లేదు. దీంతో సీపీఐ, సీపీఎంలు కలిసి పోటీ చేయ డానికి సిద్ధం అయ్యాయి. బీఆర్ఎస్తో జత కడితే భద్రాచలం సీటు తమ దే అని భావించిన సీపీఎంకు నిరాశ మిగిల్చింది. కాంగ్రెస్తో దోస్తీ కుదిరి తే కాంగ్రెస్ అభ్యర్థికి సపోర్ట్ చేసి, భద్రాచలం స్థానాన్ని త్యాగం చేయడా నికి కూడా సిద్ధపడ్డారు. కానీ కాంగ్రెస్ సైతం పొత్తులపై స్పష్టమైన ప్రకట న చేయకపోవడంతో కమ్యూనిస్టులు తమకు బలం ఉన్న స్థానాల్లో పోటీ చేయడానికి సిద్ధం అయ్యాయి. అందులో భాగంగానే భద్రాచలం అసెం బ్లీ స్థానం నుంచి సీపీఎం అభ్యర్థి కారం పుల్లయ్యను బరిలో నిలుపను న్నారు. దీంతో భద్రాద్రిలో ముక్కోణపు పోటీ అనివార్యంగా మారింది. భద్రాచలం నియోజకవర్గంలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్, బిఆర్ఎస్ మ ధ్య ముక్కోణపు పోటీ రసవత్సరంగా మారనుంది. మొదట బీఆర్ఎస్ పొత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేసిన కమ్యూనిస్టులకు అధికార పార్టీ నుంచి నిరాశే ఎదురైంది. తర్వాత కాంగ్రెస్ సై అనడానికి సిద్ధం అ యినా ఆ పార్టీ నుంచి గురువారం వరకు ఆహ్వానం. లేదు. దీంతో సీపీ ఎంలు పోటీ చేయడానికి సిద్ధం అయ్యాయి. అందులో భాగంగానే భద్రా చలం అసెంబ్లీ స్థానం నుంచి సీపీఎం అభ్యర్థి కారం పుల్లయ్యను బరిలో నిలుపుతున్నారు. దీంతో భద్రాద్రిలో ముక్కోణపు పోటీ అని వార్యంగా మారింది.బీఆర్ఎస్ పార్టీకి ప్లస్ 2018ఎన్నికలలో ప్రస్తుతఎమ్మెల్యే పాదెం వీరయ్య మహాకూటమి తరపున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి విజ యం సాధించారు. కాంగ్రెస్,టీడీపీ, సీపీఐ మహా కూటమిలో ఉండగా, సీపీఎం, టీఆర్ఎస్ ఒంటరిగా పోటీ చేశాయి. ఈ ఎన్నికలలో మహాకూట మి తరపున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వీరయ్య 47,746 ఓట్ల తో విజయం సాధించగా, టీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు 3 5,961 ఓట్లు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. ఒంటరిగా సీపీఎం అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ మీడియం బాబురావుకు14.228 ఓట్లు ల భించాయి. గత ఎన్నికలలో మహాకూటమిలో భాగస్వామ్యంగా ఉన్న సీ పీఐ ఈసారి ఎన్నికల్లో సీపీఎంతో కలిసి పోటీ చేస్తుందా లేదాఅనేది తెలి యాల్సి ఉంది. తెలంగాణలో ఈసారి టిడిపి ఎన్నికలకు దూరంగా ఉంది. తెలంగాణలో టిడిపికి ప్రతి నియోజ కవర్గంలో బలమైన ఓటు బ్యాంకు కలిగి ఉంది. సీపీఐ ఓటు బ్యాంకు సీపీఎంకు కలుస్తుంది. సీపీఐకి నియోజకవర్గంలో 15వేల నుంచి 20వేల ఓట్లు ఉండగా, టీడీపీకి 10వే లుపైగా ఓటు బ్యాంకు ఉంది. కాంగ్రెస్‌కు రాష్ట్రవ్యాప్తంగా టిడిపి బైక్ నుంచి మద్ద తు ఇచ్చే అవకాశం ఉంది. టీఆర్ఎస్ గత ఎన్నికల్లో, ఇప్పు డు కూడా ఒంటరిగా పోటీ చేస్తుండటంతో అధికార ఓటు బ్యాంకు చీలే అవకాశం లేదు. గతంతో పోల్చు కుంటే బీ ఆర్ఎస్ బలపడిందనే చెప్పాలి. కమ్యూ నిస్టులు బరిలో ఉంటే బీఆర్ఎస్‌ను విజయానికి దగ్గర చేసి నట్లేనని పేర్కొంటున్నారు. టిడిపి పోటీ చేయటం వలన కాంగ్రెస్కు కలి సివచ్చే అంశం తెలుగుదేశం పార్టీ తెలంగాణ లో పోటీ నుంచి తప్పుకోవ డంతో టిడిపి ఓట్ బ్యాంక్ కాంగ్రెస్ పార్టీ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు బలమైన క్యాడర్ కలిగి ఉంది. ఇటీవల తుమ్మల నాగేశ్వరావు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయి నా సంగతి తెలిసిందే. టిడిపి పవర్ బ్యాంక్‌తో పాటు తన సామాజిక వర్గం కూడా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఓటును బదిలీస్తారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

కొత్తగూడెం సిపిఐ పార్టీలో ముసలం

- కూనంనేనికి ఊహించని షాక్
- పార్టీ నాయకత్వ పోకడలపై గళమెత్తిన కామ్రేడ్లు

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 02, (మనం ప్రతినిధి): ఓవైపు కాం గ్రెస్ పార్టీతో పొత్తులకోసం సిపిఐ రాష్ట్ర నాయకత్వం పాకులాడుతున్న నే పథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలి టీకి చెందిన 8 మంది సిపిఐ వార్డ్ కౌన్సిలర్లు అధిష్టానానికి షాక్ ఇచ్చారు. పొత్తులలో సిపిఐకు కొత్తగూడెం సీటు కేటాయించి ఆ పార్టీ రాష్ట్ర కార్య దర్శి కూనంనేని సాంబశివరావుకు టికెట్ కేటాయిస్తే, తాము సిపిఐకు రా జీనామా చేస్తామంటూ కూనంనేనికి షాక్ ఇచ్చారు. దీనికి సంబంధించి గురువారం కొత్తగూడెం మున్సిపాల్ కౌన్సిలర్ల రహస్య సమావేశం నిర్వ హించారు . కొత్తగూడెం సీటు కూనంనేని సాంబశివరావుకు కాకుండా బి సి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషాకి కేటాయించాలని తీర్మానించారు. సీపీఐ రాష్ట్ర ప్ర దాసకార్యదర్శి, మాజీ ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు కు పొత్తులో సీటు వచ్చినా, లేదా పార్టీ తరపున పోటీచేసినా సిపిఐ పార్టీకి మూకుమ్మడి గా రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు. ఈమేరకు వారు రహస్య స మావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణా మాల నేపథ్యంలో ఓట్ల కోసం, సీట్ల కోసం, పదవుల కోసం, వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడు కాకపోతే వీడు, వీడు కాకపోతే వాడు అని ప్రవర్తిస్తూ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను విస్మ రించిన రాష్ట్ర పార్టీ నాయకుల తీరును నిరసిస్తూ ఎనిమిది మంది కౌన్సిల ర్లు, జిల్లా నాయకులు రాష్ట్ర పార్టీ నాయకత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, కొత్తగూడెం నియోజకవర్గం సీటును బీసీ నాయకుడైన ఎస్ కే షాబీర్ పా షాకు ఇవ్వకపోతే రాజీనామా చేస్తామని అల్టిమేటం జారీ చేశారు. గత మునుగోడు ఉప ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీలు అనుసరించిన పొత్తుల నాటినుండి, సామాన్య కార్యకర్తలు రాష్ట్ర నాయకత్వ పోకడలపై తీవ్ర అ సంతృప్తి వ్యక్తం చేసారు. విమర్శకులు కూడా వామపక్ష పార్టీలు అనుసరి స్తున్న విధానాలపై పెదవి విరిచారు. ఈ నేపథ్యంలో కొత్తగూడెం మున్సి పల్ కౌన్సిలర్లు బహిరంగంగానే రాష్ట్ర పార్టీ నాయకత్వానికి రాష్ట్ర పార్టీ కా ర్యదర్శి కూనంనేని సాంబశివరావుకు వ్యతిరేకంగా అల్టిమేటం జారీ చేయ డం గమనార్హం. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ,ఎర్రజెండాను మసకబా రింపజేస్తున్నా రాష్ట్ర కార్యదర్శి తీరుపై అసహనం వ్యక్తం చేశారు .ప్రజా సమస్యలను ప్రజా పోరాటాలను విస్మరించి పదవుల కోసం ప్రాకులాడ డం కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకమని సూటిగా విమర్శించా రు. అలనాటి భారత కమ్యూనిస్టు పార్టీ యోధులు, నిరాడంబరంగా తా ము సంపాదించిన భూములను పేద ప్రజలకు పంచితే, నేటి నాయకులు సీట్లు కోసం తమ సొంత స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని బ్రష్టు పట్టిం చే విధంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువ నాయకు డు ప్రజల నోట్లో నాలుకైన సాబీర్ పాషా కు కొత్తగూడెం సీటు కేటాయిస్తే విజయం సాధించడమే కాకుండా పార్టీ మరింతగా బలోపేతం అవుతుంద ని ఆశాభావం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ స భ్యులు, కొత్తగూడెం టౌన్ కార్యదర్శి, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై శ్రీనివాస్ రెడ్డి, ఆటో యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ కంచర్ల జములయ్య, పట్టణ సహాయ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన స మైక్య జిల్లా కార్యదర్శి, 11వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు, ఒకటో వార్డు కౌన్సిలర్ బోయిన విజయకుమార్, 18వ వార్డు కౌన్సిలర్ సిపిఐ పట్టణ నాయకులు పోలోజు సత్యనారాయణ చారి, ఏఐటియుసి టౌన్ కార్యదర్శి నేరెళ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

దళితులపై ప్రేమ ఒలకపోసిన కేసీఆర్

- దళితబంధు ఎందుకు అమలు చేయడం లేదు
- సత్తుపల్లి నాయకులు కొండూరు సుధాకర్

సత్తుపల్లి టౌన్, నవంబర్ 02, (మనం న్యూస్) : శనివారం కల్లూరు సభలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల పట్ల ఎంతో ప్రేమ ఉ న్నట్లు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని సత్తుపల్లి నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ ఆవేదన వ్యక్తంచేశారు. గురు వారం సత్తుపల్లి పట్టణంలో తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండూరు సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పై నిప్పులు చెరిగారు. దళిత బంధు పథకం ఓట్ల కోసం తెచ్చిన పథకం కాదు అని పచ్చి అబద్దాలు చెప్పిన కేసీఆర్ 2021లో హుజురాబాద్ ఎన్నికల్లో దళితుల ఓట్లను గంపగుత్తగా కొనుగో లు చేయడం కోసం తెచ్చిన పథకం దళిత బంధు పథకం కాదా అని ప్ర శ్నించారు. శనివారం జరిగిన సభలో కేసీఆర్ మాట్లాడిన 35 నిమిషాల ప్రసంగంలో 20 నిమిషాల పాటు దళిత బంధు పథకం గురించి మాట్లాడి న కెసిఆర్ గడిచిన 4 నెలల క్రితం నియోజకవర్గానికి మంజూరైన 11 వం దల దళిత బంధు యూనిట్లను నేటి వరకు ఎందుకు లబ్దిదారులను ఎం పిక చేయలేదో అందుకు కారణం ఎవరో నియోజకవర్గ దళితులకు సమా దానం చెప్పాలని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఉన్న దళితులందరికి దళిత బంధు ఇవ్వాలని గత నెల 29 న నేను వందలాది మంది దళితుల తో కలిసి ధర్నా చేస్తే అందుకు భయపడిన ఎమ్మెల్యే సండ్ర మరుసటి రో జు మంత్రి కేటీఆర్ తో నియోజకవర్గ దళితులందరికి దళిత బంధు ఇస్తా నని హామీ ఇచ్చారని ఎద్దేవా చేశారు నేటి వరకు నియోజకవర్గంలో ఉన్న ఎంతమంది దళితులకు దళిత బంధు ఇచ్చారో ఎమ్మెల్యే సండ్ర సమాధా నం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన కేసీఆర్ తానే ముఖ్యమంత్రి పదవి చేపట్టి దళితులను మోసం చేసింది కేసీఆర్ కాదా...? అని ప్రశ్నించారు. దళితుల కు మూడు ఎకరాల భూమిని ఇస్తానని చెప్పిన కేసీఆర్ రాష్ట్రంలో ఒక్క ఎ కరా భూమి పంచకుండా దళితులను మోసం చేసింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం జనాభా కలిగిన దళితుల కు ఒక్క మంత్రి పదవి ఇచ్చి దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన చరిత్ర కేసీఆర్‌ది కాదా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. దళిత సంఘాల నేత మంద కృష్ణ మాదిగ ని 3 నెలల పాటు జేలుకు పంపి దళిత సమాజాన్ని కించ పరిచింది కేసీఆర్ కాదా...? అని ప్రశ్నించారు. గతంలో నెరేళ్ళలో 10 మం ది దళిత యువకుల పై అక్రమ కేసులు పెట్టి పోలీసుల చేత చిత్ర హింసల కు గురి చేసింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ దళితులకు ప్రభుత్వం కేటాయిస్తే నేటికి చైర్మన్ పదవిని ఎందుకు భర్తీ చేయలేదో ఎమ్మెల్యే సండ్ర నియోజకవర్గ దళితులకు సమా ధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొత్తూరు కోటేశ్వరరా వు, మందపాటి ముత్తా రెడ్డి, మందపాటి రవీంద్రా రెడ్డి, ఉడతానేని అ ప్పారావు, గాదిరెడ్డి సుబ్బారెడ్డి, నాయుడు రాఘవ రావు, భాషా నాయక్, ధరావత్ నాగరాజు, మాగంటి శ్రీనివాసరావు, యంగల సురేష్, ఇనపనూ రి ఉదయ్ కుమార్, ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

దమ్మపేట, నవంబర్ 02, (మనం న్యూస్): దమ్మపేట మండలంలో ని నాగుపల్లి మరియు దమ్మపేట మండలపల్లి గ్రామాల్లో ఆయిల్ పామ్ ఫైనల్ ఇన్స్పెక్షన్ నందు సహాయ వ్యవసాయ సంచాలకులు అఫ్జల్ బేగం తనిఖీలు నిర్వహించారు. మండలంలో వానకాలం 2023-24 గాను 400 0 ఎకరాలలో 500 మంది రైతులు కొత్తగా పామాయిల్ సాగు వైపు వెళ్ళ టం జరిగింది. వీరికి ప్రభుత్వం నుంచి అందే సహకారం కొరకు మొక్కల ను రైతులు సాగు చేశారా లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి వ్యవసాయ విస్తీర్ణ అధికారులు యం. దీప్తి, రవీందర్రావు ,వినోద్ బాబు ఆయిల్ ఫెడ్ కంపెనీ ప్రతినిధు లు సతీష్, అప్పారావు మరియు రైతులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో కమలం జెండా ఎగురవేయడం ఖాయం

తొర్రూరు, నవంబర్ 02, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కమలం జెండా ఎగురవేయడం ఖాయ మని వరంగల్, మానుకోట పార్లమెంటు ఎన్నికల ఇంచార్జీ, బెంగుళూ రు ఎమ్మెల్సీ హెచ్.ఎస్.గోపినాథ్ రెడ్డి తెలిపారు. గురువారం తొర్రూ రులో స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల మేనేజ్మెం ట్ కమిటీ సమావేశం నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభా ధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతి థిగా హాజరైన ఎమ్మెల్సీ గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ బీజే పీ అధికారంలోకి వచ్చాక బీసిని ముఖ్యమంత్రి చేస్తామని హామీ ఇచ్చి న తరువాత బీజేపీ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది అని తెలిపారు. పాలకుర్తినియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి స్థా నికుడు అని, బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు స్థానికులు కారుని, పాల కుర్తి నియోజకవర్గ ప్రజలు చాలా చైతన్యవంతులని ఈసారి ఖ చ్చి తంగా స్థానికులకే పట్టం కట్టడానికి సిద్ధపడి ఉన్నారని తెలిపారు. పా లకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి చేసిన అభివృద్ధి శూన్యం అని, బీజే పీ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి గారిని ఆశీర్వదిస్తే ప్రదాని నరేంద్ర మోడీ సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మం జూరు చేయించి క్రృషి చేస్తారని తెలిపారు.ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ పూర్తి సమయం కేటాయించి పాలకుర్తిలో కమలం జెండా ఎగురవేసే వరకు కష్టపడి పని చేయాలని పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో బీజేపీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీ మురళీధర్ గౌడ్, పార్లమెంటు కన్వీనర్ తాళ్ళపెల్లి కుమారస్వామి, రాష్ట్ర, జిల్లా నాయకులు రంగు రాములు, పరుపాటి రాం మోహన్ రెడ్డి, కొ లుపుల శంకర్, కోటేశ్వర్, దుబ్బ రాజశేఖర్,రచ్చ కుమార్, సోమన్న, సాయిని ఝాన్సీ, పల్లె కుమార్, అలిసేరి రవిబాబు, బొచ్చు సురేష్, కమ్మగాని శ్రీకాంత్, రాజేష్, నవీన్, వెంకన్న, యాకన్న పాల్గొన్నారు.

సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రారంభం

మధిర, నవంబర్ 02, (మనం న్యూస్): మధిర వ్యవసాయ మా ర్కెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలను కేం ద్రాన్ని గురువారం ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మ ధిర పరిధిలో గల అమరావతి టెక్స్టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (కనకదుర్గ కాటన్ మిల్ దెందుకూరు) నందు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ బ్రాంచ్ వారి ద్వారా సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రా రంభించినట్లు తెలియజేశారు వ్యవసాయం మార్కెట్ కమిటీ మధిర వారు. పత్తి అమ్ముకొనుటకు వచ్చే రైతులు తేమ శాతం 8 నుండి 12 శాతం వరకు ఉండే విధంగా చూసుకొని తీసుకొని రావాల్సిందిగా తె లియజేశారు. పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకొని వచ్చే రైతు ఆధా ర్ కార్డు జిరాక్సు 2 ,పాస్ బుక్ 3, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ తీసుకొని కొనుగోలు కేంద్రానికి రావలసిందిగా తెలియజేశారు. ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకొని సంబంధిత రైతులే సెంటర్కు వచ్చి కేంద్ర ప్ర భుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర 7020/-రూపాయలు క్విం టాలకు వర్తించే విధంగా అమ్ముకోగలరు. ఈ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వారిలో సీసీఐ కాటన్ పర్సంటేజ్ ఆఫీసర్ (బయ్యర్) కొట్టే శ్రీనివాస్ రావు మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కే. చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు. రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా ప్రథమ శ్రేణి కార్యదర్శి వ్యవసాయం మార్కెట్ కమిటీ మధిరవారు తెలియజేశారు.

చెక్ పోస్ట్‌లను పరిశీలించిన ఎక్సైజ్ అధికారి జి.నాగేంద్ర రెడ్డి

ఎర్రుపాలెం, నవంబర్ 02, (మనం న్యూస్): తెలంగాణా అసెం బ్లీ ఎన్నికల దృష్ట్యా, ఖమ్మం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జి. నాగేంద్ర రెడ్డి ఎర్రుపాలెం మండలం లోని మీనవోలులో గల గెజి ట్ సీరియల్ నెంబర్ 82, మంజీర మద్యం షాపు లో ఆకస్మిక తనిఖీ లు నిర్వహించారు. మద్యం షాపులలో మద్యం అమ్మకాలు లైసెన్స్ రూల్స్ ప్రకారం చేయాలని తెలిపారు లేనిచో కఠిన చర్యలు తీసుకొన గలమని తెలిపారు అదే విధంగా తెలంగాణా మరియు ఆంధ్ర రాష్ట్ర సరిహద్దుల్లోని ఎర్రుపాలెం మండల పరిధిలో గల రాజుపాలెం సరిహ ద్దు చెక్ పోస్ట్ వద్ద మరియు బోనకల్ మండల సరిహద్దు చెక్ పోస్టుల లో తనిఖీ నిర్వహించారు. అదే విధంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం అమ్మకాలు,నల్ల బెల్లం, పటిక, గంజా యి రవాణా సంబంధిత ఎక్సైజ్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటా మని తెలిపారు. ఈ సందర్భంగా మధిర ప్రొహిబిషన్ మరియు ఎక్సై జ్ ఇన్స్పెక్టర్ ఎం ప్రసాద్ కు తగు సూచనలు చేశారు. ఈ తనిఖీలలో సబ్ ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్ మరియు శార్వాణీ, సిబ్బంది సిహెచ్ గో పి, షేక్ రియాజ్, షేక్ ముస్తఫా పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్

మహబూబాబాద్, నవంబర్ 02, (మనం న్యూస్): మహ బూబాబాద్ మున్సిపల్ పరిధిలోని టిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. గురువారం మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని 4 వార్డు గాంధీపురం లో శంకర్ నాయక్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గత రెండు రోజులుగా మండలాలను చుట్టి మహబూబాబాద్ పట్ట ణంలో గురువారం నుంచి విస్తృతంగా నాలుగు ఒకటి రెండు వార్డులలో కలియతిరిగారు. మహబూబాద్ పట్టణం ఎంతగా అభివృద్ధి చెందడానికి బిఆర్ఎస్ పార్టీ కారణమంటూ ప్రతి గడ పగడపకు వెళ్లి సంక్షేమ పథకాలను గుర్తుచేస్తూ మరో మారు టిఆర్ఎస్ పార్టీ ఆదరించాలని మూడోసారి టిఆర్ఎస్ పార్టీని గె లిపిస్తే అందరికీ అండగా నిలుస్తుందని ఓటర్లను అభ్యర్థిస్తున్నా రు. బాహుబలి గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీ అయిం దని టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చినాక మున్సిపల్ తీసుకొచ్చు కున్నామని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, గద్దె రవి, చిట్యాల జనార్ధన్, యాళ్ల మురళీధర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ చల్లాల ఉమ యాకయ్య, బిఆర్ఎస్ నా యకులు కర్పూరపు గోపి, ఇంఛార్జీలు, స్థానిక నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ భరోసా

- ఎమ్మెల్యే రెడ్యా నాయక్

మరిపెడ, నవంబర్ 02, (మనం న్యూస్): దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తూ అనేక సంక్షే మ కార్యక్రమాలు చేపట్టారని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని భార్గవ ఫంక్ష న్ హాల్‌లో నియోజకవర్గం లోని దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళ నం నిర్వహించారు. తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ చై ర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి రెడ్యా నాయక్ ముఖ్యఅతి గా హాజరై మాట్లాడారు. పక్క రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనే దివ్యాంగుల పింఛను అధికంగా అందుతుందని పేర్కొన్నారు. రిజర్వేషన్ లలో సైతం 3శాతం నుండి 5శాతం పెంచిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గ్రూప్స్ కి ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ఉచితంగా బిఆర్ఎస్ ప్రభుత్వము ఉచితం గా కోచింగ్ ఇవ్వనుందన్నారు. వంద శాతం రాయితీ తో వికలాంగులకు రూ. 1లక్ష 25వేలు స్కుటీలు, వికలాంగుల వివా హ ప్రోత్సాహ బహుమతిగా రూ. లక్ష కల్యాణ లక్ష్మీ పథకంతో పాటు రూ.1లక్ష25వేలు అందజేయనుందని తెలిపారు. కాంగ్రె స్, బీజేపి పాలిత రాష్ట్రాల్లో దివ్యాంగుల పింఛను 1000 రూపా యలు ఇస్తున్నారని తెలిపారు. జాతీయ రాజకీయ పార్టీల దిగ జారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. దివ్యాం గులు తగిన బుద్ధిచెప్పి సీఎం కేసీఆర్ సారథ్యంలోని బిఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్. రెడ్యా నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరందివ్యాం గులతో కలిసి రెడ్యా నాయక్ భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, మరిపెడ మున్సిపాలిటీ చైర్పర్సన్ గుగులోతు సుందరకుమారి, 7 మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, చైర్మన్ లు,పార్టీ అధ్య క్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు కా ర్యకర్తలు పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి

- మీ కష్టాల్లో పాలుపంచుకుంటా...
- ఈటల వల్ల ప్రయోజనమేమి లేదు..
- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక, నవంబర్ 02, (మనం న్యూస్): రాబోయే శాసనసభ ఎన్నికల్లో ఆశీర్వదించి ఒకసారి అవకాశము ఇచ్చి గెలిపించాలని, మీకు అండగా ఉంటానని, మీ కష్టాల్లో పాలుపంచుకుంటానని, మీ సమస్యలు పరిష్కరిస్తానని, ఈటల వల్ల ప్రయోజనమేమిలేదని ప్రభుత్వ విప్, బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కనపర్తి,బేతిగల్, నర్సింగాపూర్, వల్భాపూర్ గ్రామాలలో కౌశిక్‌రెడ్డి తన సతీమణి శాలినీరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో ని ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు డప్పుచప్పుళ్ల మధ్య కౌశిక్‌రెడ్డి దంపతులకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలోలేని విధంగా రైతుల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి కెసీఆర్ 19వేల కోట్ల రుణమాఫీచేశారని, దశాబ్ద కాలం క్రితం ఆడపిల్ల పెళ్లి చేయడమంటే సామాన్యుడికి ఎంతో ఇబ్బందిగా ఉండేదని కళ్యాణలక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలపై చిలుకు సహాయంగా అందిస్తున్న ఘనత కెసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మీ గ్రామాలలో ఉన్న సమస్యలను నా దృష్టికి తీసుకురాగానే వెంటనే పరిష్కరించానని, కల్వల ప్రాజెక్టును కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈటలను ఏడుసార్లు గెలిపించారని, తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ప్రజలను కోరారు. శాసనసభ్యునిగా తన భర్త కౌశిక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాడని శాలినీరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పిటిసి వనమాల సాధవరెడ్డి, జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, రాష్ట్ర టూరిజం చైర్మన్ గెల్లు శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు వాలా బాలకిషన్‌రావు, కట్కూరి మధుసూదన్‌రెడ్డి, పర్లపెల్లి రమేష్, రాయిశెట్టి లత, గంగాడి సౌజన్య, సారయ్య, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

వీణవంక, నవంబర్ 02, (మనం న్యూస్): మండలంలోని కొండపాక గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను గురువారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. దాతలు సర్పంచ్ అరుంధతి గిరిబాబు, ఉపసర్పంచ్ రామగుండం రాజ్‌కుమార్,మండల నాయకులు కాసర్ల సుధాకర్, గ్రామశాఖ అధ్యక్షులు ఈదునూరి భూమయ్య ల సహకారంతో మృతుడు కల్వల స్వామి కుటుంబంతో పాటు ఇతర 14 మంది మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, అజయ్, రాజయ్య, లక్ష్మణ్, నరేష్ పాల్గొన్నారు.

బడుగు, బలహీన దళిత వర్గాలకు అధికారం రావాలి

- బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయం ప్రారంభము

వీణవంక, నవంబర్ 02, (మనం న్యూస్) : మండల కేంద్రములో గురువారం నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి హైకోర్టు న్యాయవాది పల్లె ప్రశాంత్‌గౌడ్ పార్టీ నాయకులతో కలిసి బిఎస్‌పి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశానుసారం తాను బరిలో ఉన్నానని, ప్రజలు ఆకాంక్షలను నెరవేర్చడంలో బిఆర్ఎస్,బిజెపి,కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా విఫలం అయ్యాయని బడుగు, బలహీన దళిత వర్గాలకు సామాజిక న్యాయం, అధికారము సిద్ధించటానికి బిస్‌పి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. అంతకుముంద జ్యోతిరావుపూలే,డా॥ బి. ఆర్ అంబేద్కర్, కాన్షీరాం ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తనుగుల ఎంపీటీసీ వాసాల నిరోషా రామస్వామి, జిల్లా ఇంచార్జి మేకల రవీందర్, కుమార్, శేఖర్, పవన్‌కుమార్, మిడిదొడ్డి స్వప్న, బండారి సదానందం తదితరులు పాల్గొన్నారు.

కెసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు

వీణవంక, నవంబర్ 02, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో కెసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి క్రిష్టోఫర్ తిలక్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి బూత్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధాని మోడీ మతం పేరుతో పబ్బం గడుపుతున్నాడని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని, రాబోయే ఎలక్షన్‌లో కాంగ్రెస్ ను గెలిపించాలని అన్నారు. నిరుద్యోగము, మద్యం వల్ల ముఖ్యంగా మహిళలుచాలా బాధపడుతున్నారని గుర్తు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో పెరిగిన నిరుద్యోగాన్ని నిర్మూలిస్తామని,కర్ణాటక రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లుగానే తెలంగాణలో కూడా సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీ కార్డులను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్, క్రిష్టోఫర్ లకు పార్టీ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్తి కృష్ణారెడ్డి, కర్ర భగవాన్‌రెడ్డి, గూడెపు సారంగపాణి, మండల అధ్యక్షులు శ్యాంసుందర్‌రెడ్డి, మహమ్మద్ సాహెబ్‌హుస్సేన్, నాయకులు చదువు జైపాల్‌రెడ్డి, జున్నూతుల మధుకర్‌రెడ్డి, పైడి కుమార్, అజయ్, నాగరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రామగుండంను స్మార్ట్ సిటీగా మారుస్తా

- రామగుండం బిజెపి అభ్యర్థిని కందుల సంధ్యారాణి.

గోదావరిఖని, నవంబర్ 2, (మనం న్యూస్): ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే రామగుండం నియోజకవర్గాన్ని ఆరు నెలల్లో స్మార్ట్ సిటీగా మారుస్తానని లేనిపక్షంలో తన పదవికి రాజీనామా చేస్తానని రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి అన్నారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంధ్యారాణి మాట్లాడుతూ ప్రజలు రామగుండం తొలి మహిళ ఎమ్మెల్యేగా తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. రామగుండంలో అవినీతి పేరుకుపోయిందని, అవినీతి నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పి ఇంటికి సాగనంపాలని అన్నారు.30 సంవత్సరాల రాజకీయ జీవితంలో అవినీతి లేకుండా పనిచేశానని తనకు అవకాశం కల్పిస్తే నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో కొంతమంది నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని తెలిపారు. శాంతియుత వాతావరణంలో ఉన్న ఈ ప్రాంతంలో అల్లర్లు సృష్టించే విధంగా నాయకులు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. పారిశ్రామిక ప్రాంతంలో గాలి, నీరు కూడా కలుషితమైపోయిందన్నారు. రామగుండం ప్రాంత ప్రజలు చైతన్యవంతులని ఇప్పుడు ధర్మం,న్యాయం,మంచి వైపు నిలుస్తారని పేర్కొన్నారు. రామగుండం స్మార్ట్ సిటీగా మారితే ఎంతోమందికి ఉద్యోగ, ఉపాది అవకాశాలు వస్తాయని తెలిపారు. బిజెపి అధిష్టానం పేద మహిళకు అవకాశం కల్పించిందని ప్రజలు ఆదరించి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని అన్నారు. నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను సంధ్యారాణి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా జైపాల్ రెడ్డి

వేములవాడ, నవంబర్ 02, (మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శిగా వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు గంజి జైపాల్ రెడ్డి నియామకం అయ్యారు.ఈ సందర్భంగా గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు.వేములవాడలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ నాయకులు చిలక రమేష్, కూరగాయల కొమరయ్య, పాత సతి లక్ష్మి, కనికరపు రాకేష్, నాగుల రామ గౌడ్, అడగట్ల అనిత, సూగురి సుదాకర్, గుర్రం తిరుపతి, తోటలహరి బుజ్జిభారతి, పాల్గొన్నారు.

ఎన్నికల కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లను పరిశీలించండి

జ్యోతి నగర్, నవంబర్ 2, (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గం పరిధిలో అన్ని ఎన్నికల కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను మరోసారి పరిశీలించాలని రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ తెలిపారు. ఎన్టిపిసి టిట్‌ఎస్‌లోని రామగుండం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎంపీడీవోలు, ఎంపీవోలు, సిడిపిఓలతో గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల విధి నిర్వహణకు వచ్చిన వారందరికీ తగిన ఏర్పాట్లు చూడాలని, మహిళా పోలింగ్ అధికారులకు ప్రత్యేక ఏర్పాటు చేయాలని, ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం స్వీప్ అవగాహన కార్యక్రమాన్ని వేగవంతం చేసి ఎక్కువ మొత్తంలో ఓటు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.

కాంగ్రెస్, బిఆర్ఎస్ నుండి బీఎస్పీలోకి భారీ చేరికలు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

పెద్దపల్లి, నవంబర్ 02, మనం ప్రతినిధి : బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష ఆధ్వర్యంలో గురువారం బిఎస్పీ రాష్ట్ర కార్యాలయం నందు పెద్దపల్లి నియోజకవర్గం నుండి భారీ ఎత్తున బీఎస్పీలో చేరారు. వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి మండల మాజీ జడ్పిటిసి ఈర్ల కొమురయ్య(కాంగ్రెస్ పార్టీ), ప్రస్తుత పెద్దపల్లి జడ్పిటిసి ఈర్ల కొమురయ్య(కాంగ్రెస్ పార్టీ) ప్రస్తుత పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి (బిఆర్ఎస్), పెద్దపల్లి, కౌన్సిలర్ పోతాని పురుషోత్తం(బిఆర్ఎస్), సుల్తానాబాద్ జెడ్పిటిసిగా పోటీ చేసిన ఆరేపల్లి మధు, జూలపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి ఒగ్గు మల్లేశం, వడకాపూర్ గ్రామ 1వ వార్డ్ మెంబర్ జెట్టి కుమార్,ర్యాకల్‌దేవ్‌పల్లి గ్రామప్రస్తుత వార్డ్ మెంబర్లు 1వ వార్డ్ గరికాటి లక్ష్మీ,2వ వార్డ్ పూసల శంకరమ్మ,జూలపల్లి గ్రామ 6వ వార్డ్ నెంబర్ ఒప్పనపల్లి లక్ష్మీ వివిధ గ్రామాల వార్డ్ మెంబర్ల మాజీ వార్డ్ మెంబర్లు,పలువురు నేతలు చేరగా వారికి బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం డాక్టర్ ఆర్‌బిస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ అగ్రవర్ణాల పార్టీల దోపిడి జెండాలు మోయలేక, నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది బిఎస్పిని ఆదరిస్తున్నారు. గడిలో ఉండి బానిసల బతకడం కనాన గుడిసెలో ఉండి రాజుగా బతకడం మేలన్నారు. బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉషని భారీ మెజార్టీతో గెలిపించి పెద్దపల్లి నుండి అసెంబ్లీకి పంపించాల్సిన బాధ్యత పెద్దపల్లి వాసుల అందరిపై ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దాసరి హనమయ్య, బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష, అసెంబ్లీ మహిళకో కన్వీనర్ దేశబోయిన అఖిల,సుల్తానాబాద్ మండల కోశాధికారి అల్లేపు చంద్రశేఖర్, ఓదెల మండల బిఎస్పీ నాయకులు, మాచర్ల నవీన్, మాటూరి రవి, తదితరులు పాల్గొన్నారు.

మంథని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీల్‌రెడ్డి పేరు ప్రకటించిన అధిష్టానం

- మంథనిలో త్రిముఖ పోటీ

మంథని, నవంబర్ 02, మనం న్యూస్ : మంథని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా చందుపట్ల సునీల్‌రెడ్డి పేరున బిజెపి అధిష్టానం మూడో విడితలో గురువారం ప్రకటించింది. సునీల్‌రెడ్డి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అప్పటి టిఆర్ఎస్ పార్టీలో అప్పటి టిఆర్ఎస్ పార్టీలో మంథని నియోజకవర్గంలో చురుకుగా పాల్గొన్నారు. 2014లో బిజెపి అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోవడంతో మంథని ఎమ్మెల్యేగా ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం బిజెపి పార్టీలో చేరి మంథని నియోజకవర్గంలో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఆయన బిజెపి పార్టీ కోసం చేస్తున్న కృషిని గ్రహించిన బిజెపి అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ సునీల్‌రెడ్డి రెడ్డికి మూడో లిస్టులో ఆయన పేరును కేటాయించింది. దీంతో మంథనిలో బిఆర్ఎస్, కాంగ్రెస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్య త్రిముక పోటీ నెలకొనను. దీంతో మంథని అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. ఈ సందర్భంగా మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి మండల నాయకులు,కార్యకర్తలు టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

మీ బిడ్డగా దీవించి గెలిపించండి

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్

జ్యోతి నగర్, నవంబర్ 2, (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని, ఈ ఎన్నికల్లో మీ బిడ్డగా దీవించి ఎమ్మెల్యేగా గెలిపించాలని టిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. ఎన్టిపిసి కృష్ణానగర్ లో గురువారం నిర్వహించిన మున్నూరు కాపు ఆత్మీయ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం మున్నూరు కాపు అభివృద్ధికి ఇటీవల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రూ. ఐదు కోట్లు మంజూరు చేసిందని ఈ సందర్భంగా వివరించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఐటి పార్క్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత రామగుండం ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, కార్పొరేటర్లు రజిత శ్రీనివాస్, లత, స్వరూప, మున్నూరు కాపు సంఘం నాయకులు ముచ్చకుర్తి చంద్రమౌళి, తోట వేణు, సత్యం శంకర్, రామస్వామి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

రామగుండం గడ్డ... సోమారపు అడ్డ

- మాజీ ఎమ్మెల్యే సోమవారం సత్యనారాయణ

గోదావరిఖని, నవంబర్ 2, (మనం న్యూస్): ఈ ఎన్నికల్లో రామగుండం ప్రజలు ఓటు వేసి తనను ఆశీర్వదిస్తారని, రామగుండం గడ్డా... సోమారపు అడ్డాగా మారుస్తారని మాజీ ఎమ్మెల్యే సోమవారం సత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు.గురువారం ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా 20 వ డివిజన్ అక్బర్ నగర్,రైల్వే స్టేషన్,భరత్ నగర్, ఎస్టీ కాలనీ లలో సత్యనారాయణ ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చైర్మన్ గా ఉన్నప్పుడు రామగుండంలోని ప్రతి ఇంటి ఇంటికి 24 గంటలు తాగునీరు అందించానని అన్నారు. రామగుండం రైల్వే స్టేషన్, మసీదుకు సరిపడా నిధులు కేటాయించామని,రోడ్లు,డ్రైనేజీలు పూర్తిచేశానని, మెరుగైన పారిశుద్ధాన్ని అందించానని తెలిపారు. గతంలో ప్రయాణికులు రైల్వే స్టేషన్‌కు వెళ్లాలంటే చాలా ఇబ్బందులకు గురి అయ్యేవారని, అలాంటి సమస్యను పరిష్కరించి తన చొరవతోనే రైల్వే బ్రిడ్జి ఏర్పాటు చేశానని తెలిపారు. ఈ ఎన్నికలు తన చివరి ఎన్నికలని, అందరూ కలిసికట్టుగా పని చేసి తనను గెలిపిస్తే ఈ ప్రాంతానికి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోమారపు అరుణ్, లావణ్య, మాజీ మేయర్ రాజమణి, కుసుమ, కోదాటి ప్రవీన్, రాయమల్లు గౌడ్, శశి, ఆఫీజ్, అభిలాష్ కృష్ణ, బిక్షపతి,బండారి రాయమల్లు, వీరన్న, వెంకటస్వామి, సురేష్ పటేల్, చంద్రశేఖర్ గౌడ, కిషన్ రావు, సత్యం, రాయాలింగు డేవిడ్, తాజు, అరవింద్, సాగర్, సూరి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు ఎల్లవేళలా అండగా ఉంటా

- బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ

వేములవాడ, నవంబర్ 2, (మనం న్యూస్): వేములవాడ నియోజకవర్గంలోని న్యాయవాదులకు ఎల్లవేళలా అండగా ఉంటానని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావు అన్నారు. గురువారం పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్,మాజీ ఎంపి వినోద్ కుమార్ తో కలిసి న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి స్వయానా న్యాయవాది కావడంతో పాటు న్యాయ శాఖ మంత్రిగా సేవలు అందించారని తెలిపారు. న్యాయవాద కుటుంబం నుంచి వచ్చిన తనకు న్యాయవాదులంటే ఎనలేని గౌరవం ఉందన్నారు.సమాజంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన న్యాయవాద వృత్తి వల్లనే తమ కుటుంబం ఈనాడు ఇంతటి స్థాయికి ఎదిగిందని గుర్తు చేశారు.నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న తనకు ఒక్క అవకాశం ఇస్తే న్యాయవాదుల కష్టాలు తెలిసిన వాడిగా రాబోయే రోజుల్లో వేములవాడ కోర్టులో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంట రాజు, కార్యదర్శి నక్క దివాకర్, ఉపాధ్యక్షుడు గడ్డం సత్యనారాయణ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు రేగుల దేవేందర్, పురుషోత్తం, చెర్ల ఆనంద్ కుమార్, నర్సింగరావు, అనిల్ కుమార్, సుదాకర్ రెడ్డి, సుజీవన్, కిషోర్ రావు, బొడ్డు ప్రశాంత్, రజనీకాంత్, నాగుల సంపత్ గౌడ్, మహిళ న్యాయవాది నయిమ నాస్రీ, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన సహకార సంఘం డైరెక్టర్ రాజు

వేములవాడ, నవంబర్ 02, (మనం న్యూస్): వేములవాడ సహకార సంఘం డైరెక్టర్ తోట రాజు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు మంజునాథ్ తోట రాజుకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్న రోజుల్లో రాజుకు మంచి రాజకీయ భవిష్యత్ ఉంటుందని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో నియంత పాలన కొనసాగుతోందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులకు సరైన గుర్తింపు లేదని అవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. వేములవాడలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసి ఎమ్మెల్యే అభ్యర్థి అది శ్రీనివాస్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్, వేములవాడ పట్టణ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, తూమ్ మధు, చిలుక రమేష్, కనికరపు రాకేష్, సయ్యద్ సాబీర్, కూరగాయల కొమరయ్య నాగుల విష్ణు ప్రసాద్, నాగుల రాము గౌడ్, అక్కనపల్లి నరేష్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలి

- ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 02, (మనం న్యూస్): సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో చెక్ పోస్టుల వద్ద వాహన తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు. గురువారం జిల్లెళ్ల, వెంకట్రావుపల్లి, బదనకల్, పెద్దమ్మ చెక్ పోస్ట్ లను తనిఖీ చేసి వాహన తనిఖీలు నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేశారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించందంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు గానీ సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఉదయ్ రెడ్డి ,చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి వలసలు

కరీంనగర్, నవంబర్ 02, (మనం న్యూస్): నగరంలోని హుస్సేనీపుర, కాశ్మీర్ గడ్డ ప్రాంతాలకు చెందిన బి ఆర్ ఎస్, ఎంఐఎం మైనార్టీ నాయకులు రెహనా సిరాజ్ మహమ్మద్, అబ్దుల్ సిరాజ్, నూరుద్దీన్ వారి వారి అనుచరులతో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్, బిజెపి, ఎంఐఎం, ఒకటే అని, మైనార్టీలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీయే అని అందుకే కాంగ్రెస్ పార్టిలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ అఖిల్, నిహాల్ అహ్మద్, లాయిక్, అబ్దుల్ కరీం, ఫిరోజ్, కలీం, అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

వాగేశ్వరి కళాశాలలో విద్యార్థులకు ఇంట్రడక్షన్ ప్రోగ్రాం

తిమ్మాపూర్, నవంబర్ 02, (మనం న్యూస్): తిమ్మాపూర్ మండల కేంద్రంలోని స్థానిక వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్, కంప్యూటర్ అప్లికేషన్స్ ఆధ్వర్యంలో నూతనంగా విద్యాసంవత్సరం (2023-24)కు గాను ప్రవేశం పొందిన విద్యా ర్థులకు ఇంట్రడక్షన్ ప్రోగ్రాంలో నిర్వహించానుని కళాశాల జనరల్ సెక్రెటరీ డా. గండ్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలోని మౌళిక వనరులను ఉప యోగించుకొని చక్కని నిబద్ధతతో ఉపాధి కల్పకు లుగా రూపొందాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాల యం విశ్రాంత ఆచార్యులు డా.ఎస్.ఎస్.వి.ఎన్ శర్మ విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ విద్యార్థులు నైపు ణ్యాలతో కూడిన విద్యతో పాటు, మారుతున్న పరిస్థి తులకు అనుగుణంగా పరిణతి చెందుతూ అంకిత భావంతో చక్కని క్రమశిక్షణతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రెటరీ డా.డి. శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు వినోద్, సి.హెచ్ ప్రకాశ్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.హెచ్ శ్రీనివాస్, వివిధ విభాగాధిపతులు డా.వి. బాపూజీ, డా.ఇ. హరిప్రసాద్ శర్మ, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

త్రిముఖ పోటీలో విజేతలెవరో..?

- మూడోసారి గులాబీ జెండా ఎగురుతుందా..?
- పాత క్యాడర్‌ను కలుపుకుని ఆరెపల్లి ముందంజ వేస్తారా..?
- ఆరు గ్యారెంటీ పథకాలతో కవ్వంపల్లి హవా ఉంటుందా..?
- నియోజకవర్గవ్యాప్తంగా సర్వత్రా చర్చ

శంకరపట్నం, నవంబర్ 02, (మనం న్యూస్): మానకొండూర్ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఖాయంగా కనిపిస్తోంది. మూడు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌ల మధ్య ప్రధాన పోటీ కొనసాగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిజెపి నుంచి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ నుంచి డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. రెండు సార్లు ఈ స్థానం నుంచి విజయం సాధించిన రసమయి బాలకిషన్ మూడో సారి ఈ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురుతోందన్న ఆశాభావంతో ముందుకు సాగుతున్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఇది వరకు ఈ స్థానం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు జడ్పి చైర్మన్‌గా వ్యవహరించడంతో పాటు ప్రభుత్వ విప్‌గా వ్యవహరించిన ఆరెపల్లి మోహన్ ప్రస్తుతం బిజెపి నుంచి బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ పాత క్యాడర్‌తో పాటు బిజెపి బలంతో ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తానన్న ధీమాతో ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో దిగిన డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ఈ ఎన్నికల్లో అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. గతంలో రెండు సార్లు జరిగిన ఎన్నికల్లో ఈ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి జోరుగా కొనసాగుతోన్న చేరికలతో రాబోయే ఎన్నికల్లో ఘన విజయం ఖాయమన్న ధీమాతో ప్రచార సరళిని కొనసాగిస్తున్నారు. రాజకీయ ఉద్ధండుల మధ్య ఈ సారి త్రిముఖ పోటీ సాగనున్న నేపథ్యంలో గెలుపు ఎవరిని వరించబోతుందో అని మానకొండూరు నియోజకవర్గ ప్రజలు ఉత్కంఠంగా చర్చించుకుంటున్నారు. మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎవరికి వారే ధీటుగా నియోజకవర్గ వ్యాప్తంగా సుడిగాలి ప్రచారం సాగిస్తున్నారు. పార్టీ పక్షాలతో ఇంటింటికి వెళ్లి తమకు మద్దతునివ్వాలని కోరుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ మూడోసారి ముచ్చటగా గెలిచి తీరాల నిమమ్ముర ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ్‌లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, బీసీ బందు, లాంటి ప్రభుత్వం పథకాలు తమకు మేలు చేస్తాయన్న నమ్మకంతో ముందుకు సాగుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా, జడ్పీ చైర్మన్‌గా వ్యవహరించడంతో పాటు మా నకొండూరు సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం తన గెలుపుకు రాచబాట వేస్తుందన్న ధీమాతో బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్ ముందుకు సాగు తున్నారు. ఇప్పటి వరకు బిఆర్ఎస్‌లో కొనసాగిన ఆయన ఈ స్థానం నుంచి టికెట్ లభించకపోవడంతో బిజెపిలో చేరి పోటీకి సై అంటున్నారు. కాంగ్రెస్‌తో పాటు బిఆర్ఎస్‌లో తన వెంట నడిచిన క్యాడర్‌తో పాటు ప్రస్తుత బిజెపి శ్రేణుల బలంతో అత్యధిక మెజార్టీతో గెలుపుబాట అందు కుంటామని చెబుతున్నారు. ప్రస్తుత డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ సైతం ఎన్నికల ప్రచారంలో జోరుగా ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు ప్రస్తుతం కాంగ్రెస్‌లో జోరుగా కొనసాగుతోన్న చేరికలు పార్టీకి మరింత బలాన్నిస్తుండడంతో విజయం ఖాయమన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పోటాపోటీగా ముందుకు సాగుతోన్న అభ్యర్థుల్లో ఓటర్లు ఎవరి వైపు మొగ్గుచూపనున్నారో వేచి చూడాల్సిందే.

సీఎం కేసీఆర్ పాలనలోనే దళితుల అభివృద్ధి సాధ్యం

- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిచల్మెడ

వేములవాడ, నవంబర్ 02, (మనం న్యూస్): ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలోనే దళితుల అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావు అన్నారు. దళితుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున చందుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి దళితుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చల్మెడ లక్ష్మీ నరసింహారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా దళితులను బీజేపీ, కాంగ్రెస్ ఓటుబ్యాంకుగానే వాడుకొన్నాయని విమర్శించారు. తెలంగాణలో మాత్రమే దళితుల అభ్యున్నతి కొనసాగుతున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మళ్లీ దళారుల రాజ్యమే వస్తుందని, పైరవీకార్లు బయలుదేరతారని, భూములపై రైతుల అధికారం పోయి అధికారులు, నాయకుల పెత్తనం వస్తుందని మండిపడ్డారు. ఓటు వేసే ముందు ఆలోచించాలని సూచించారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే మంచి పనులు జరుగుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నదే తప్ప ఎన్నడూ వారి శ్రేయస్సును పట్టించుకోలేదని మండిపడ్డారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి ఏమిటో కండ్ల ముందు ఉన్నదని, దళితులు ఆత్మగౌరవంతో బ్రతకాలనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ నాయకత్వంలో సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడంతో పాటు దాని ఆవరణలో 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దళిత సమాజం అభ్యున్నతి కొరకు దళిత బంధు, దళిత విద్యార్థుల విదేశీ విద్య కొరకు రూ.25లక్షల సాయం అందిస్తున్నట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల నాణ్యమైన చదువుల కొరకు రాష్ట్రంలో 1000 గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి, సకల సౌకర్యాలతో కూడిన విద్యా బోధన అందిస్తున్నామని అన్నారు.స్థానిక దళిత సోదరులు కోరిన మేరకు మండల కేంద్రంలో దళిత భవన్ ఏర్పాటుతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న సంఘం భవన నిర్మాణాలు పూర్తి చేయుటకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన జీవితం మొత్తం ప్రజా సేవ చేయాలనే ఆలోచనతో ముందుకు వస్తున్నానని, ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే దళితుల అభ్యున్నతికి పాటుపడుతానని హామీ ఇచ్చారు.సుమారు 500మంది దళిత సంఘం సభ్యులు చల్మెడ సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షుడు దమ్మ ఆనంద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్, కో-అప్షన్ సభ్యుడు కమలాకర్, పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ సంటి బాబురావు, ఎ.ఎం.సి డైరెక్టర్ కొమ్ము రమేష్, మదాస్ ప్రసాద్, ప్యాక్స్ డైరెక్టర్లు గుడిసె రమేష్, నగరం శంకర్, పాల్గొన్నారు.

నామినేషన్ల దాఖలుకు ఏర్పాట్లు పూర్తి

- బోధన్ ఆర్డిఓ రాజా గౌడ్

బోధన్, నవంబర్ 02, (మనం న్యూస్): శాసనసభ ఎన్నికలలో బోధన్ అసెంబ్లీ పరిధికి సంబంధించి అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బోధన్ ఆర్డిఓ రాజా గౌడ్ తెలిపారు.గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన శాసనసభ ఎన్నికల కు సంబంధించిన ప్రక్రియ వివరాలను వెల్లడించారు. నేటి నుంచి ఈనెల 10వ తారీఖు వరకు పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్లను అర్డిఓ కార్యాలయంలో దాఖలు చేయ వచ్చని అన్నారు. 13వ తేదీన నామినేషన్ల స్క్రూట్నీ ఉంటుందని, 15వ తారీకు వరకు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకునే వీలుంటుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు జనరల్ కేటగిరీ అభ్యర్థులు అయితే పదివేల రూపాయలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 5వేలు రూపాయలను చలాన్ రూపంలో చెల్లించాలన్నారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ఖర్చు నిమిత్తం కొత్త బ్యాంక్ ఖాతా తెరవాలని సూచించారు. పోటీ చేసే అభ్యర్థిపై నేరారోపణలు ఉన్నట్లయితే వాటిని సైతం పేర్కొనాలని కోరారు. నామినేషన్ వేసే అభ్యర్థులు మూడు వాహనాల కంటే ఎక్కువ వినియోగించవద్దని సూచించారు. ఎన్నికల ఖర్చులకు సంబంధించి రిజిస్టర్ నమోదు చేయాలని, ప్రతి రిజిస్టర్‌ను మూడు రోజులకు ఒకసారి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందని అన్నారు.అభ్యర్థులు రెండు కంటే ఎక్కువ నియోజకవర్గాలలో నామినేషన్లు దాఖలు చేయకూడదని సూచించారు. విలేఖరుల సమావేశంలో బోధన్ తహసీల్దార్ గంగాధర్, శశి భూషణ్ లు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ సాగుపై ఉక్కు పాదం

- 32.754 కిలోల గంజాయిని దగ్ధం చేసిన పోలీసులు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 02, (మనం న్యూస్): గంజాయి అక్రమ సాగుపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. డిస్ట్రిక్ట్ డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం 32.754 కిలోల గంజాయిని పోలీసులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి పోలీసుల ఉన్నతాధికారులు డిస్ట్రిక్ట్ డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ చైర్మన్, ఎస్పీ అఖిల్ మహాజన్, సభ్యులు అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిరిసిల్లలోని రగుడు వద్ద గలా డంప్ యాడ్ నందు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో నమోదు కాబడిన 41 కేసులలో స్వాధీనపరచుకున్న 32 కిలోల 754 గ్రాముల నిషేధిత గంజాయిని ఎస్పీ అఖిల్ మహాజన్ సమక్షంలో శాస్త్రీయ పద్ధతిలో కాల్ చెయ్ తగలబెట్టి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి రవాణాపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లుగా తెలిపారు. సమాజాన్ని పీడిస్తున్న అతి పెద్ద సమస్య గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువత బానిసలుగా మారి తమ అమూల్యమైన భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లాలో గంజాయి రవాణాను పోలీసులు సమర్థవంతంగా నిరోధిస్తున్నారని, జిల్లాలోని పోలీసుల స్వాధీనంలో ఉన్న మిగతా గంజాయిని కూడా విడతల వారీగా చట్ట ప్రకారం తగులబెట్టుట జరుగుతుందని తెలియజేశారు.ఈ గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారిపై పీడీ యాక్టులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఆయన వెంట అదనపు డిఎస్పీ చంద్రయ్య, ఉదయ్ రెడ్డి, ఆర్.ఐ యాదగిరి, టౌన్ సి.ఐ ఉపేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

కెసిఆర్‌తో రైతు రాజ్యం... కాంగ్రెస్ వస్తే రాక్షస రాజ్యం

- బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్

శంకరపట్నం, నవంబర్ 02, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ నయవంచక నాయకుల మాటలు నమ్మి ఆగం కావొద్దని, కాంగ్రెస్ కు ఓటేస్తే ప్రజలు అంధకారంలో పడ్డట్టేనని, కెసిఆర్ సీఎం అయితే రైతురాజ్యం వస్తుందని, కాంగ్రెస్ వస్తే రాక్షస పాలన అవుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ అన్నారు. శంకరపట్నం మండలంలోని రాజపూర్, కన్నాపూర్, ధర్మారం, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కన్నాపూర్ గ్రామంలో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరగా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాక ముందు రైతు ఆత్మహత్యలు ఉండేవని, సాగునీళ్లు లేక సాగు చేసిన పంటలు కళ్ళ ముందే ఎండిపోతే రైతులు పంట పొలాల్లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటనలున్నాయని, కరెంటు కోతల కారణంగా కాంగ్రెస్ రైతులకు అన్యాయం చేసిందన్నారు. అరవై ఏళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ అప్పుడు తెలంగాణ రాష్ట్రంలో చేయని అభివృద్ధి ఇప్పుడు ఒక్కచాన్స్ అనే పేరుతో ప్రజల్లోకి ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని అరవై ఏళ్ల కాలంలో కాంగ్రెస్ చేయని అభివృద్ధిని కేసీఆర్ పదేళ్ల కాలంలో చేసి నిరూపించారని పేర్కొన్నారు.

బిజెపి పార్టీ అభ్యర్థిగా రఘునాథ్ ఎరవెల్లి

- నాయకుల్లో, కార్యకర్తల్లో తొలగిన ఉత్కంఠ

మంచిర్యాల, నవంబర్ 02, (మనం న్యూస్): ఎట్టకేలకు మూడవ జాబితాలో మంచిర్యాల నియోజకవర్గంలో బిజెపి పార్టీ తన అభ్యర్థిగా రఘునాథ్ ఎరవెల్లిను గురువారం ప్రకటించడంతో బిజెపి వర్గీయుల్లో టెన్షన్ తొలగిపోయింది. నాయకులూ, కార్యకర్తల్లో జోష్ పెరిగింది. రఘునాథ్ ఎరవెల్లి పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. ప్రకటన వచ్చేవరకు ఇక్కడి నాయకుల్లో ఆందోళన చేపడుతూనే ఉన్నారు. రఘునాథ్ ఎరవెల్లి ఎలక్షన్ కమిషన్ ఎన్నికల ప్రకటన వెలువడక ముందు నుంచే నియోజవర్గంలో పర్యటిసున్నారు. తనవంతు సహాయ సహకారాలు ప్రజలకు చేస్తున్నారు. ప్రకటన తర్వాత ఇంకా ప్రచారాన్ని ముమ్మరం చేసారు. పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఇతర ఒత్రాలకు వివరాలు విరిస్తూ ప్రచార దూకుడును పెంచారు. అయితే ఒక దశలో ఈ నియోజవర్గంలో బి.సి.సామాజిక వర్గానికే టికెట్ ఇయ్యలన్న నినాదం ముందుకు రావడంతో కొందరు ఆ పార్టీ కి చెందిన బి.సి నాయకులు తమకే టికెట్ వస్తుందని ప్రచారం మొదలు పెట్టడంతో కార్యకర్తల్లో అయోమయం పెరిగింది. ముఖ్య కార్యకర్తలందరూ రఘునాథ్‌కు టికెట్ ఇవ్వక పోతే తమంత రాజీనామా చేస్తామనే దాకా వచ్చింది. పోటీ చేయడానికి ఉత్సాహంతో ముందుకు వెళుతున్న రఘునాథ్‌కు కూడా టెన్షన్ ఒకదశలో మొదలైంది. చివరికి రఘునాథ్ కేటికెట్‌ను ఖరారు చేస్తూ ప్రకటనను పార్టీ అధిష్టానం విడుదల చేయగానే సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముదం మల్లేష్, ఇతర నాయకులు ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరిన కుల సంఘాల అధ్యక్షులు

రాజన్న సిరిసిల్లప్రతినిధి, నవంబర్ 02, (మనం న్యూస్): కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన యాదవ సంఘం అధక్షులు లంబ మల్లయ్య,గోసంగి సంఘం అధ్యక్షులు సనుగుల తిరుపతి, కురుమ సంఘం అధ్యక్షులు దాప పర్శరాములు,బర్మ మహేష్ లతో పాటు సంఘం సభ్యులు సుమారు 60మంది గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు నివాసంలో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య యాదవ్, సీనియర్ నాయకుడు న్యాలకొండ రాఘవ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు జీవన్ గౌడ్, ఉప సర్పంచ్ చేకూట మల్లేశం, ఆయా సంఘాల సభ్యులు సనుగుల సాయి, జలందర్, యాదగిరి, మల్లయ్య, లక్ష్మణ్, దుర్గం మహేష్, గంగాధర్, రమేష్, రవీందర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి సూచన మేరకు సిపిఐ శ్రేణులు పని చేయాలి

- సిపిఐ నాయకులు స్వామి, లక్ష్మారెడ్డి

చిగురుమామిడి, నవంబర్ 02, (మనం న్యూస్): పార్టీ రాష్ట్ర స్థాయి సూచన మేరకు సిపిఐ శ్రేణులు పనిచేయాలని సిపిఐ నేతలు అందె స్వామి, నాగెల్లి లక్ష్మారెడ్డిలు పేర్కొన్నారు. సిపిఐ కోరిన స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించిన కారణంగా పొత్తు ధర్మాన్ని విస్మరిస్తే అనుకున్న లక్ష్యం దెబ్బతింటుందని విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం ఆలోచించాలన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ సీట్ల సర్దుబాటు ఒక కొలిక్కి రానందున సిపిఐ నాయకులు కార్యకర్తలు సంయమనం పాటించాలని సిపిఐ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలని కోరారు. ఈనెల నాలుగవ తేదీన హుస్నాబాద్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగే హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి జిల్లా కౌన్సిల్ సభ్యుల సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశనం చేయనున్నట్లు తెలిపారు.

ఒక్క అవకాశమివ్వండి.. వెయ్యి కోట్లతో అభివృద్ధి చేస్తా

- బిఆర్ఎస్ మెనిఫెస్టో పేదలకు రక్షణ కవచం
- హుజురాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, నవంబర్ 2, (మనం న్యూస్): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే కెసిఆర్‌ని ఒప్పించి 1000 కోట్లు తెచ్చి హుజురాబాద్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్సీ, హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి,మాచనపల్లి, జమ్మికుంట టౌన్, ఆబాది జమ్మికుంటలలో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా రైతులకు 19 వేల కోట్ల రుణమాఫీ చేసిన గొప్ప నాయకుడన్నారు. రైతుల శ్రేయస్సు కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసి వారి ఎదుగుదలకు కారణమయ్యాడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి ఇప్పటివరకు ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల మనసు గెలుసుకున్నాడని అన్నారు. ఐదు గంటల కరెంటు ఇస్తానని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా 24 గంటల కరెంటు

ఇస్తున్న కెసిఆర్ ప్రభుత్వం కావాలా తేల్చుకోవాలని అన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ఇప్పుడు కూడా పేద ప్రజల కోసం కెసిఆర్ కొత్త మేనిఫెస్టో తయారు చేశారని అన్నారు. ముఖ్యంగా మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు 3000 రూపాయల పెన్షన్ ఇవ్వనున్నమని, దీంతోపాటు రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి కేసీఆర్ ధీమా కేసీఆర్ బీమా అనే పథకం ద్వారా కుటుంబంలో ఎవరైనా జరిగిపోతే వారి కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సాయం కూడా అందించనున్నామన్నారు. రేషన్ కార్డు విన్న ప్రతి వ్యక్తికి సన్న బియ్యం కూడా అందించనున్నామని, మహిళలకు 400కే గ్యాస్ సిలిండర్‌ని కూడా అందించేందుకు పథకాన్ని సిద్ధం చేశామన్నారు. ఆరోగ్య శ్రీని కూడా ఐదు లక్షల నుంచి 15 లక్షలకు పెంచామన్నారు. పేదల కోసమే ప్రవేశపెట్టిన కొత్త మేనిఫెస్టో పేదలందరికీ రక్షణ కవచంగా ఉంటుందన్నారు. గడచిన 8 సంవత్సరాల నుంచి ప్రజల కోసమే అహర్నిశలు కష్టపడే ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పూర్తిస్థాయిలో సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

కొంగు పట్టి అడుగుతున్న ఒక్క అవకాశం ఇవ్వండి కౌశిక్ రెడ్డి సతీమణి షాలిని

హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డి గత 15 ఏళ్లుగా ఇంట్లో ఉండడం కంటే ఎక్కువ మీతోనే ఉంటున్నాడని హుజురాబాద్ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని అన్నారు. గురువారం జమ్మికుంట మండలంలోని పలు గ్రామాల్లో ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడారు. మీ ఇంటి ఆడపడుచుగా కొంగు చాచి అర్థిస్తున్నాను ఒక్కసారి అవకాశం ఇవ్వాలని వేడుకున్నారు. హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా

ఉండి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. గెలిచిన తర్వాత నియోజకవర్గంలోని అభివృద్ధి పనులన్నీ చేపించే బాధ్యత తీసుకుంటామన్నారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, కే డీ సి సి వైస్ చైర్మన్ పింగళి రమేష్, ఎంపీపీ దొడ్డే మమతా ప్రసాద్, జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, జగ్గయ్యపల్లి సర్పంచ్ వంశీ, మాసనపల్లి గ్రామ సర్పంచ్, ఎంపీ టీసీల తో పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ట్రాక్టర్లో ప్రచారం చేస్తూ సందడి చేసిన కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జమ్మికుంట మండలం రంగమ్మపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ, హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి తనను కలిసేందుకు రంగమ్మపల్లి గ్రామ ప్రజలతో ట్రాక్టర్ మీద ప్రచారం చేస్తూ సందడి చేశారు. ట్రాక్టర్లో ఉన్న మహిళలు కౌశిక్ రెడ్డి తో సెల్ఫీలు దిగారు. ట్రాక్టర్ ముందు యువకులు ద్విచక్ర వాహనాలతో కౌశిక్ అన్నకు జై అంటూ నినాదాలు చేశారు

బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పుట్ట మధు

మంథని, నవంబర్ 02,మనం న్యూస్ : మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి బారీ చేరికల పర్వం కొనసాగుతోంది. మంథని మండలంలోని మల్లేపల్లి,సిరిపురం గ్రామాలకు చెందిన 35 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారిక ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లోకి న్యాయవాద దంపతులు

మంథని, నవంబర్ 02, మనం న్యూస్ : మంథనికి చెందిన ప్రముఖ న్యాయవాది పులి అశోక్ దంపతులతో పాటు పవర్ హౌజ్ కాలనీకి చెందిన ఆకుల వేణు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గురువారం మంథని పట్టణంలోని అపార్ట్‌మెంట్‌లో కాటం నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్,మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజు హాజరయ్యారు. పుట్ట దంపతులకు కాటం నారాయణరెడ్డి దంపతులు శాలువాలు,పూలమాలతో ఘనంగా సన్మించారు. ఈ సందర్భంగా న్యాయవాద దంపతులు పులి అశోక్,ఆకుల వేణులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంథనిలో నాడు నేడు జరిగిన అభివృద్ధికి సంబంధించిన పత్రాలను అందజేశారు. మంథని పట్టణ ప్రజలు గొప్పగా ఆలోచన చేయాలని గతానికి ప్రస్తుతానికి బేరీజు వేసుకోవాలని,మంథని అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. గత పాలకుల వైఫల్యాల మూలంగా వెనుబడిపోయామని, తొమ్మిదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మంథనిని అన్ని విధాలుగా తీర్చి దిద్దన విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. మంథని అభివృద్ధిపై పట్టణ ప్రజలు చర్చించి గొప్పగా ఆలోచన చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, సీనియర్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్

సుల్తానాబాద్, నవంబర్ 02, మనం న్యూస్ : సుల్తానాబాద్ మున్సిపల్ పలు వార్డ్‌లలో పారిశుద్ధ్య పనుల పట్ల తగు సూచనలు చేస్తూ గురువారం ఉదయం స్థానిక 3,10,11వ వార్డ్ లలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్‌లలో ఎక్కడ చెత్త,ప్లాస్టాక్ వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించి డంపింగ్ యార్డ్‌కి తరలించేలా తగు చర్యలు తీసుకోవాలని వార్డ్ ఆఫీసర్స్, శానిటేషన్ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌తో పాటు వార్డ్ ఆఫీసర్స్,శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అనాధలకు దుప్పట్లు పంపిణీ చేసిన ప్రభాస్ ఫ్యాన్స్

సుల్తానాబాద్, నవంబర్ 02, మనం న్యూస్ : రోడ్డుపై అభాగ్యులను చూసి మనకెందుకులే అని అనుకునే ఈ రోజుల్లో అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేసి తమ ఔదార్యాన్ని చాటారు. ప్రభాస్ ఫ్యాన్స్ నాయకులు చాతల శివ ఆధ్వర్యంలో అనాధలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో నివాసం లేని అనాధలు రోడ్డుపై చలికి వణుకుతున్న దృశ్యాన్ని చూసి చలించిన ప్రభాస్ ఫ్యాన్స్,యువ సంకల్ప ఫౌండేషన్ సభ్యులతో కలిసి కొంతమంది అనాధలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్‌కుమార్ మాట్లాడుతూ నివాస గృహలున్న మనందరికీ చలికి తట్టుకోవడం కష్టంగా ఉన్న ఈ పరిస్థితుల్లో రోడ్లపై అనాధలు పడుకోవడం ఇబ్బందికరంగా ఉండడంతో వారికి తోచిన సాయం చేయాలని ఉద్దేశంలో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ సభ్యులు శివ, నిఖిల్, రాకేష్, ప్రసాద్, యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇండిపెండెంట్‌గా గెలిచిన చరిత్ర కోరుకంటిది

- చందర్ గెలుపు నల్లేరు మీద నడకే
- పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్

గోదావరిఖని, నవంబర్ 2, (మనం న్యూస్): ఇండిపెండెంట్ గా గెలిచిన చరిత్ర ఉన్న కోరుకంటి చందర్ కి ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ తోడుందని, ఆయన గెలుపు నల్లేరు మీద నడకేనని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. గురువారం గోదావరిఖని చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రామగుండం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి కోలేటి దామోదర్ మాట్లాడారు. రామగుండం నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి వైపా.. ట్రైంపాస్ వైపా అని ఆలోచించుకోవాల్సిన సమయమొచ్చిందన్నారు. రెండేళ్ళ కాలం కరోనాతో పోను, రెండున్నరేళ్ల కాలంలోనే ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మెడికల్ కళాశాల, ఐటీ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్, కర్జ్ కమ్మీ భూములకు పట్టాలవంటి అసాధ్యం అనుకున్న అభివృద్ధిని నియోజకవర్గంలో చేసి చూపారన్నారు. రామగుండం అభివృద్ధిని గురించి చెప్పుకోవాలంటే చందర్ కి ముందు, చందర్ తర్వాత అని చెప్పుకోవాల్సి ఉంటుందన్నారు. చందర్, కేటీఆర్ కి అత్యంత సన్నిహితులని, చందర్ ని గెలిపిస్తే కేటీఆర్ స్వయంగా నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. 2018 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 99 శాతం పథకాలను అమలుపర్చిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడంతో పాటు జిల్లాకో మెడికల్ కళాశాలను మంజూరు చేసి కార్పొరేట్ వైద్యాన్ని పేద ప్రజలకు చేరువ చేసారన్నారు. నిమ్స్ లాంటి హాస్పిటల్స్ హైదరాబాదులో 4, వరంగల్‌లో ఒకటి నిర్మిస్తున్నారన్నారు. పెట్టుబడి పెట్టే సంస్థలు ప్రశాంత వాతావరణం, ప్రభుత్వ ప్రోత్సాహాన్ని, సాయాన్ని, అన్నిక మౌళిక సదుపాయాలను కోరుకుంటాయని, అటువంటి అనుకూల వాతావరణం హైదరాబాదులోనే ఉందని, అమెరికా తర్వాత

గూగుల్, అమెజాన్ లాంటి సంస్థలు హైదరాబాద్‌లో తమ శాఖలను ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు వచ్చాయన్నారు. కేసిఆర్ అగ్రవర్ణ, బీసీ, ఎస్సీ, మైనారిటీ, అన్ని వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అమలు చేస్తున్నారన్నారు. కారు శరవేగంతో దూసుకు పోతోందని, 80కి పైగా సీట్లతో రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చే 5 గంటల కరెంటు కావాలా.. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే 24 గంటల కరెంటు కావాలా! తేల్చుకోవాలన్నారు. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి, నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, అడ్డాల రామస్వామి, తానిపర్తి గోపాలరావు, మాదాసు రామమూర్తి, చల్లగురుగుల మొగిళి, సింహచలం రత్నాకర్, జక్కుల తిరుపతి, దాసరి ఎల్లయ్య, రవీందర్, అనుముల కళావతి, పిల్లి రమేష్, గోవర్ధన్, ఈదునూరి శంకర్, కాంపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్న ఓదాలలో కాంగ్రెస్ నాయకుల ఇంటింటా ప్రచారం

- అభివృద్ధి కావలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిందే
- మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల బాబు ను గెలిపించాలి
- సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

మంథని, నవంబర్ 02, మనం న్యూస్ : మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన 6 గ్యారంటీల పథకాలపై ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ను మంథని ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ప్రజలు ఆలోచించి ఓటు హక్కును వినియోగంచుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంమే పేదల గురించి ఆలోచిస్తుందని కాంగ్రెస్ హామీ ఇచ్చిందంటే తప్పక నెరవేరుస్తుందని ఈ సందర్భంగా నాయకులు ప్రజలకు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిందే అని ఈ సందర్భంగా నాయకుల ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారావు, మాజీ ఎంపీటీసీ చంద్రు రాజమల్లు, మాజీ సర్పంచ్ నాగుల రాజయ్య, ఉపసర్పంచ్ మొతుకు సంతోష్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు లింగాల హరీష్, వార్డు సభ్యులు, గువ్వల కవిత మల్లేష్,ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి లింగాల నరేష్, సీనియర్ నాయకులు జంజర్ల మొగిలి, మోతుకు శేఖర్,గెల్ల మల్లయ్య, లింగాల మల్లేష్,మంథని శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

బిజేపి పార్టీ గెలుపు పేద ప్రజల బ్రతుకులకు మలుపు

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్

మంథని, నవంబర్ 02, మనం న్యూస్ : మంథని పట్టణంలోని బిజేపి పార్టీ కార్యాలయంలో మంథని మండలంలోని ఆరెంద గ్రామానికి చెందిన సుమారు 100 మంది మహిళలు,యువకులు,భారీగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్‌రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి సునీల్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంథని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని పేద ప్రజల బ్రతుకుల్లో మార్పులు రావాలంటే కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలకు చరమగీతం పాడి ఒక కొత్త రాజకీయ వ్యవస్థకు ఈసారి ప్రజలు పట్టం కట్టాలని చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అవినీతి,అసమర్థ పాలనను ప్రజలు చీదరించుకుంటున్నారని ఆయన అన్నారు. 40 ఏళ్ళు పాలించిన కాంగ్రెస్,10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ మంథని నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో ఓట్ల అడిగే ముందు నాయకులు ప్రజలకు చెప్పాలన్నారు. ఈ ప్రాంతంలో ఒక మంత్రి, ఒక స్పీకర్ ఒక ప్రధానిగా ప్రాతినిధ్యం వహించినప్పటికీ మంథని ప్రాంతం ఇంకా డెవలప్ కాలేదని ఆయన ప్రశ్నించారు. పక్క నియోజకవర్గం రామగుండంలో మెడికల్ కాలేజీలు ఆర్ఎఫ్‌సి ఎల్, ఎఫ్సి వంటి పరిశ్రమలు వస్తుంటే మంథని ప్రాంతానికి ఎందుకు రావడం లేదని ఆయన మండి పడ్డారు. మంథని నియోజకవర్గ ప్రజలు ఒక సారి బిజెపి పార్టీకి అవకాశం ఇచ్చి బిజెపి పార్టీని గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అసెంబ్లీ కన్వీనర్ మల్కాజోహన్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్,కో కన్వీనర్ నాంపల్లి రమేష్, మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, ఇంచార్జ్ తోట మధుకర్, మండల ప్రధాన కార్యదర్శి ఆరె ఓదెలు, మహిళ మోర్చా అధ్యక్షులు బోసెల్లి మౌనిక, ఎస్సి మోర్చా అధ్యక్షులు బూడిద రాజు, మైనారిటీ మోర్చా అధ్యక్షులు చంద్ పాషా, సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు చిట్టవేన హరీష్‌లతో పాటు బిజెపి సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా శ్రీనివాస్

బెల్లంపల్లి, నవంబర్ 2, (మనం న్యూస్): బెల్లంపల్లి నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా రాంటెంకి శ్రీనివాస్ పోటీ చేస్తున్నారు. తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో ఆర్. పి. ఐ పార్టీ దాదాపుగా 50 కి పైగా నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నారు.ఇక బెల్లంపల్లి బరిలో నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా నెన్నెల మండలం కోణంపేట గ్రామానికి చెందిన రాంటెంకి శ్రీనివాస్‌ని ఆ పార్టీ నాయకులూ ప్రకటించారు. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సందీప్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీ ఆదేశాల మేరకు శ్రీనివాస్ ని ఎమ్మెల్యే అభ్యర్థి గా ప్రకటించినట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీఎస్పీ నుండి టికెట్ ఆశించి భంగ పడ్డ నన్ను గుర్తించి ఇవ్వాళ టికెట్ ఇవ్వడం సంతోషంగా ఉందని, డాక్టర్ అంబేద్కర్ రక్తం ఆయన మనవడు ప్రకాష్ అంబేద్కర్ ఈ అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు మాన్కర్, మహిళా జిల్లా అధ్యక్షురాలు ఉల్లాస్ పర్విన, ఉపాధ్యక్షురాలు కార్తి ఆనంద, జిల్లా ప్రధాన కార్యదర్శి శిరీష కదం,జిల్లా జనరల్ సెక్రెటరీ సిద్దార్థ్ తెలాంగ్,నాయకులు అనిల్,శ్యామ్ జాదవ్, మధుకర్, ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు మాన్కర్,మహిళా జిల్లా అధ్యక్షురాలు ఉల్లాస్ పర్విన, ఉపాధ్యక్షురాలు కార్తి ఆనంద, జిల్లా ప్రధాన కార్యదర్శి శిరీష కదం, జిల్లా జనరల్ సెక్రెటరీ సిద్దార్థ్ తెలాంగ్, నాయకులు అనిల్, శ్యామ్ జాదవ్, మధుకర్, ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు

బండి సంజయ్ వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు

కరీంనగర్, నవంబర్ 1, (మనం న్యూస్): బిజెపి అభ్యర్థుల ఎంపికపై చర్చించేందుకు మూడురోజుల క్రితం ఢిల్లీ వెళ్లిన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ గురువారం సాయంత్రం కరీంనగర్ వచ్చారు. ఈ సందర్భంగా మార్గ మధ్యంలో రేణిగుంట టోల్ గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద పోలీసులు బండి వాహనాన్ని నిలిపి, తనిఖీలు నిర్వహించారు.

కార్యకర్తను పరామర్శించిన మంత్రి గంగుల

కొత్తపల్లి, నవంబర్ 2, (మనం న్యూస్): కొత్తపల్లి మండలం అసిఫ్ నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త వెంక టేశ్ తల్లి దూలం రాయ మల్లవ్వ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం మృతి చెందగా, మంత్రి గంగుల కమలాకర్ గురువారం వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మల్ల వ్వ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి శ్రీలత మహే ష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, ఎంపీ టీసీ సభ్యులు కమల మనోహర్, కో-ఆప్షన్ సభ్యులు సాబీర్ పాషా, సర్పంచ్ కడారి శాంత శ్రీనివాస్ పాల్గొన్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.